ప్రజావీక్షణం దినపత్రిక
విలేకర్లు కావలెను
అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ విలువలతో కూడిన జీవన శైలిలో
ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ
ప్రజల పక్షాన నిలబడాలని అనుకుంటున్నారా.?
బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా.?
అయితే రండి.. అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా
జిల్లాలు, మండలాల వారీగా నిబద్ధతతో
పని చేసే విలేకరులు కావలెను
PJV ప్రజా వీక్షణం టీవి
9866330400



# ప్రజావీక్షణం
దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్



PJV ప్రజా వీక్షణం టీవి
Subscribe



www.prajaveekshanam.in సంపుటి:16 సంచిక :267 21 శుక్రవారం ఆగస్టు 2026 పేజీలు : 08 వెల:రూ.2/-

Published from : Vijayawada, Krishna, Guntur, Kakinada, Vishakhapatnam, Vijayanagaram, Prakasham, Kadapa, Kurnool, Tirupathi, Anantapur, East Godavari, West Godavari


## తెలంగాణలో 22ఎ సెక్షన్ దుర్వినియోగం



- రాహుల్ గాంధీకి హరీష్ రావు లేఖ

హైదరాబాద్,ఆగస్ట్20( ప్రజా విక్షణం ):
తెలంగాణలో 22ఎ నిషేధిత జాబితా భూముల సెక్షన్ దుర్వినియోగంపై రాహుల్ గాంధీకి మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు బహిరంగ లేఖ రాశారు. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ సహా హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి జిల్లాల్లో ఊఓఅం అనుమతులున్న వేలాది ప్రైవేటు ఆస్తులను 22ం జాబితాలో పెట్టి వేధింపులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ...మిగతా 2 లో...

## ఎర్రబెల్లి కాలువ బాటతో ఉద్రిక్తత



- అడ్డుకుని దేవరుప్పలకు తరలించిన పోలీసులు

జనగామ,ఆగస్ట్20( ప్రజా విక్షణం ):
మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కాలువ బాట కార్యక్రమంతో జనగామ జిల్లాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ...మిగతా 2 లో...

## తెలంగాణలో దోపిడీ పాలన సాగుతోంది



- నిషేధిత జాబితాకు పొంగులేటిదే బాధ్యత
- పొంగులేటి వెంటనే రాజీనామా చేయాలి
- బిజెపి ఎంపి లక్ష్మణ్ డిమాండ్

న్యూఢిల్లీ,ఆగస్ట్20( ప్రజా విక్షణం ):
రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాజీనామా చేయాలని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ డిమాండ్ చేశారు. గురు వారం మీడియాతో మాట్లాడుతూ. ...మిగతా 2 లో...



## మోదీ, అమిత్ షాల రాజకీయ అధ్యాయం ముగిసింది...

- ఎన్డీయేలో బీజేపీ ఆధిపత్యం క్షీణించిందన్న రాహుల్
- మోదీ, అమిత్ షా రాజకీయ ఆధిపత్యం తగ్గిందని వ్యాఖ్య
- కాంగ్రెస్, ఇండియా కూటమి వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోందని వెల్లడి

లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాలపై మరోసారి విమర్శలు గుప్పించారు. ఎన్డీయేలో బీజేపీ రాజకీయ ఆధిపత్యం క్షీణించి ందని... మోదీ, అమిత్ షా రాజకీయ ప్రయాణం ముగిసిపోయిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సమావేశంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.కేంద్రంలో బీజేపీకి స్వతం త్రంగా మెజారిటీ లేకపోవడం వల్ల ఆ పార్టీ రాజకీయ శక్తి, పట్టు పూర్తిగా తగ్గిపోయాయని ఆయన విమర్శి ంచారు. గతంలో చూపిన రాజకీయ ఆధిపత్యాన్ని మోదీ, అమిత్ షా జోడీ ఇప్పుడు కోల్పోయిందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రతిపక్షంగా కాంగ్రెస్ పార్టీ, 'ఇండియా' కూటమి మరింత వ్యూహాత్మకంగా ముందుకు సాగు తోందని వెల్లడించారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రజల సమ స్యలపై పోరాటాన్ని మరింత తీవ్రతరం చేయాలని, రాబోయే సవాళ్లను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

# రాజీవ్ జయంతి సందర్భంగా కాంగ్రెస్ నివాళి

**వీర్ భూమి వద్ద నివాళి అర్పించిన సోనియా కుటుంబం**
**ఎక్స్ వేదికగా రాజీవ్‌ను స్మరించుకున్న ప్రధాని మోదీ**









న్యూఢిల్లీ,ఆగస్ట్20( ప్రజా విక్షణం ):
భారతదేశ మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ అగ్రనేతలు గురువారం ఘన నివాళులు అర్పించారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, ప్రియాంక గాంధీ సహా పలువురు నేతలు ఆయనకు అంజలి ఘటించారు. వారంతా రాజీవ్ గాంధీ స్మారక చిహ్నమైన వీరభూమిని సందర్శించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన వీడియోను ఎక్స్ వేదికగా కాంగ్రెస్ పార్టీ షేర్ చేసింది.ఈ సందర్భంగా ఆధునిక భారతదేశ నిర్మాణంలో రాజీవ్ గాంధీ కృషి ఎప్పటికీ స్మరించబడుతుందని కాంగ్రెస్ పేర్కొంది. అలాగే, దేశవ్యాప్తంగా ఉన్న ఆ పార్టీ శ్రేణులు నేడు మాజీ ప్రధాని జయంతిని ఘనంగా నిర్వహిస్తున్నారు. ఎక్కడికక్కడ రాజీవ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. మరోవైపు రాజీవ్ గాంధీకి ప్రధాని నరేంద్ర మోదీ కూడా నివాళులు అర్పించారు. సద్భావనా దివస్ సందర్భంగా ఆయనను మోదీ స్మరించుకున్నారు. 'భారత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆయనకు నివాళులు' అంటూ ఎక్స్ వేదికగా మోదీ పోస్టు చేశారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా నేడు సద్భావనా దివస్ జరుపుకుంటారు. ఇందులో జాతీయ ఐక్యత, శాంతి, సామరస్యం, యువతపై దృష్టి, లౌకికవాదం వంటి అంశాలు ఉన్నాయి. విభిన్న వర్గాల మధ్య ఐక్యతను బలోపేతం చేయడం, కుల, మత, జాతి భేదాలకు అతీతంగా సోదరభావాన్ని పెంపొందించడం.. ఆధునిక, సమ్మిళిత దేశ నిర్మాణానికి దోహదపడేలా భారతీయ యువతను ప్రేరేపించడం వంటివి రాజీవ్ గాంధీ దార్శనికతలో భాగం. అంతేకాకుండా, భిన్నత్వంలో ఏకత్వం అనే భారతదేశ సంప్రదాయాలు, విలువలను నిలబెట్టడానికి ఆయన కృషి చేశారు. కాగా, ఇందిరా గాంధీ హత్య అనంతరం 1984వ సంవత్సరంలో భారతదేశానికి 40 ఏళ్ల వయసులో రాజీవ్ గాంధీ 6వ ప్రధానమంత్రి అయ్యారు. ...మిగతా 2 లో...



## దక్షిణాది రాష్ట్రాలు ఏకతాటిపైకి రావాలి.. మన మధ్య బలమైన సహకారం అవసరం

- దక్షిణాది రాష్ట్రాల మధ్య సహకారం పెరగాలన్న సీఎం విజయ్
- డ్రగ్స్ రహిత దక్షిణ భారతం కోసం కలిసికట్టుగా పనిచేద్దామని పిలుపు
- ఆర్థిక కూటమిగా ఏర్పడి ప్రయోజనాలు కాపాడుకోవాలని సూచన
- నీట్ రద్దు, డీలిమిటేషన్‌పై హామీ ఇవ్వాలని కేంద్రానికి డిమాండ్
- నదీ జలాల వివాదాల్లో కోర్టు తీర్పులను అమలు చేయాలని విజ్ఞప్తి

డ్రగ్స్ రవాణాపై ఉమ్మడి పోరాటం, ఆర్థిక కారిడార్ల నిర్మాణం, బ్లూ ఎకానమీ విస్తరణ, దక్షిణాది రాష్ట్రాల ఉమ్మడి ప్రయోజనాల పరిరక్షణ కోసం అన్ని రాష్ట్రాలు సహకా రంతో ముందుకు సాగాలని తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ పిలుపునిచ్చారు. మహాబలిపురంలో 31వ సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ పలు కీలక అంశాలను ప్రస్తావించారు.

...మిగతా 2 లో...

బంకించంద్రుడి రచనను కాంగ్రెస్ అవమానిస్తోందని

## అమిత్ షా ఆరోపణ

- 1937 నిర్ణయం దేశ విభజనకు బీజం వేసిందన్న అమిత్ షా
- ఆ నిర్ణయంతో ద్విజాతి సిద్ధాంతానికి బలం వచ్చిందని విమర్శ
- పూర్తి వందేమాతరంతో దేశ ఐక్యత బలోపేతమవుతుందన్న షా



రాహుల్ నాయకత్వంలో బుజ్జగింపు రాజకీయాలు కొనసాగుతున్నాయని విమర్శ వందేమాతరం విషయంలో కాంగ్రెస్ తీసుకున్న నిర్ణయం రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతోంది. పార్టీ కార్యక్రమాల్లో వందేమాతరం తొలి రెండు చరణాలనే పాడాలన్న నిర్ణయంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఇది సాధారణ నిర్ణయం కాదని.. స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరులను అవమానించడమేనని ఆరోపించారు. 1937లో కాంగ్రెస్ తీసుకున్న నిర్ణయాన్ని మళ్లీ అమలు చేయడం ద్వారా అప్పటి తప్పిదాన్ని పునరావృతం చేస్తోందని విమర్శించారు."1937లో ముస్లిం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం కాంగ్రెస్ వందేమాతరాన్ని రెండు భాగాలుగా చేసింది. అదే దేశ విభజనకు బీజం వేసింది. అక్కడి నుంచి ద్విజాతి సిద్ధాంతానికి బలం వచ్చింది. ...మిగతా 2 లో...

రూపురేఖలు మార్చే జహీరాబాద్ ప్రాజెక్ట్.. 2028 నాటికి పూర్తికి

## తెలంగాణ సర్కార్ ప్లాన్...

- 2028 మార్చి నాటికి మౌలిక సదుపాయాల పూర్తికి ప్రణాళిక
- మొదటి దశలో 3,245 ఎకరాల్లో పారిశ్రామిక నగరం నిర్మాణం
- ఆటోమొబైల్, ఎలక్ట్రికల్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలపై ప్రధాన దృష్టి
- హైదరాబాద్-నాగ్‌పూర్ ఇండస్ట్రియల్ కారిడార్‌లో భాగంగా అభివృద్ధి



జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ ద్వారా తయారీ రంగంలో సుమారు రూ.15,000 కోట్ల పెట్టుబడులను ఆకర్షించాలని, తద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా దాదాపు 2 లక్షల ఉద్యోగాలు కల్పించాలని తెలంగాణ ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకుంది. 2028 మార్చి నాటికి ఈ ప్రాజెక్టులో కీలకమైన మౌలిక సదుపాయాలను పూర్తి చేయనున్నట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఇటీవల వెల్లడించారు.జాతీయ పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి, అమలు సంస్థ (నిక్డిట్) సమావేశంలో తెలంగాణ సచివాలయం నుంచి వర్చువల్‌గా పాల్గొన్న మంత్రి ఈ వివరాలను తెలిపారు. పెట్టుబడులకు సిద్ధంగా ఉండేలా జహీరాబాద్ పారిశ్రామిక నగరాన్ని తీర్చిదిద్దేందుకు మౌలిక సదుపాయాల కల్పన పనులను వేగవంతం చేస్తున్నట్లు ఆయన వివరించారు. ...మిగతా 2 లో...

## కమిషన్‌ల కోసమే 22 ఏ జాబితా

- 30శాతం కమిషన్ల వసూళ్లపై జవాబివ్వాలి
- మాజీమంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ విమర్శలు

హైదరాబాద్,ఆగస్ట్20( ప్రజా విక్షణం ):
కమిషన్‌ల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం 22 ఏ తీసుకొచ్చిందని బిఆర్ఎస్ నేత, మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పేద ప్రజల ఇండ్లు, ప్రయివేట్ భూములను 22 ఏ లో చేర్చే అధికారం మీకు ఎవరు ఇచ్చారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. 22 ఏ ను అడ్డం పెట్టుకొని భూముల యజమానులను భయపెట్టి 30 నుండి శాతం కమిషన్లను వసూలు చేసిన మాట వాస్తవం కాదా? అని నిలదీశారు. గురువారం వెస్ట్ మారేడ్ పల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఉద్దేశపూర్వకంగానే ప్రభుత్వం తప్పిదాలు చేసి అధికారులపై నెపం పెట్టి ప్రభుత్వం తప్పించుకోవాలని చూస్తుందని విమర్శించారు. కరోనా సమయంలో సరిపడా ఆక్సిజన్, బెడ్ లు లేక



ఎదురైన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని భవిష్యత్ అవసరాల కోసం ముందు చూపుతో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం సనత్ నగర్, అల్వాల్, కొత్తపేట ప్రాంతాలలో కార్పొరేట్ స్థాయి హాస్పిటల్స్ నిర్మాణ పనులు చేపట్టిందని వివరించారు. తమ ప్రభుత్వ హయాంలోనే 60 శాతం పనులు పూర్తయ్యాయి అనే విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తు పెట్టుకోవాలని హితవు పలికారు. సనత్ నగర్ టిమ్స్‌ను కట్టామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పుకోవడం అవివేకమని విమర్శించారు. హాస్పిటల్ లో అవసరమైన సౌకర్యాలు, వసతులు కల్పిం చకుండా హడావుడిగా ప్రారంభిం చాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నిం చారు. హాస్పిటల్ ప్రారంభోత్సవ సభలో అధి కారిక కార్యక్రమం అనే సోయి లేకుండా వైద్యులు, నర్సింగ్ విద్యార్థుల ముందు ముఖ్య మంత్రి నోటికొచ్చినట్లు పచ్చి అబ ద్దాలు మాట్లాడారని మండిపడ్డారు. ...మిగతా 2 లో...

ప్రజావీక్షణం దినపత్రిక

### రూపురేఖలు మార్చే జహీరాబాద్ ప్రాజెక్ట్.. 2028 నాటికి పూర్తికి

# తెలంగాణ సర్కార్ ప్లాన్...

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్-నాగ్‌పూర్ ఇండస్ట్రియల్ కారిడార్‌లో భాగంగా సంగారెడ్డి జిల్లాలో మొదటి దశలో 3,245 ఎకరాల్లో జహీరాబాద్ స్మార్ట్ సిటీని అభివృద్ధి చేస్తున్నారు. మొత్తం 17 గ్రామాల్లో 12,635 ఎకరాల్లో విస్తరించి ఉన్న ఈ ఇండస్ట్రియల్ నోడ్, జహీరాబాద్ పట్టణానికి 9 కిలోమీటర్ల దూరంలో ఉంది. జాతీయ పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి సంస్థ (ఎన్ఐసీడీసీ) నివేదిక ప్రకారం, మొదటి దశలో రూ.15,000 కోట్ల పెట్టుబడులు, 1,90,031 ఉద్యోగాల కల్పనను అంచనా వేశారు.ప్రాజెక్ట్ మాస్టర్ ప్లాన్ ప్రకారం.. సుమారు 1,939 ఎకరాలను పారిశ్రామిక అవసరాలకు, 55 ఎకరాలను లాజిస్టిక్స్ కోసం, 607 ఎకరాలను పచ్చదనం కోసం కేటాయించారు. మిగిలిన భూమిని రోడ్లు, వాణిజ్య, నివాస భవనాలు, ఇతర ప్రజా సౌకర్యాల కోసం వినియోగించనున్నారు. ఆటోమొబైల్స్, రవాణా పరికరాలు, ఎలక్ట్రికల్ పరికరాలు, లోహాలు, ఫుడ్ ప్రాసెసింగ్ వంటి రంగాలను ఇక్కడ ప్రధానంగా ప్రోత్సహించనున్నారు. జాతీయ రహదారి 65కి సమీపంలో ఉండటం పరిశ్రమలకు రవాణా సౌకర్యాన్ని పెంచనుంది.ఇదే స్మార్ట్ సిటీలో హ్యుందాయ్ గ్రూప్ రూ.8,500 కోట్లతో గ్లోబల్ ఇన్నోవేషన్, రీసెర్చ్ సెంటర్‌ను ఏర్పాటు చేయనుందని శ్రీధర్ బాబు గత జూన్‌లో వెల్లడించిన విషయం తెలిసిందే. అయితే, ప్రస్తుతం ప్రకటించిన రూ.15,000 కోట్ల పెట్టుబడులు, 2 లక్షల ఉద్యోగాలు కేవలం ప్రాజెక్ట్ లక్ష్యాలు మాత్రమేనని, ఇప్పటికే ఖరారైన ఒప్పందాలు కావని అధికారులు స్పష్టం చేస్తున్నారు.మరోవైపు, కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 'భారత్ ఉద్యోగ్ వికాస్ యోజన' (భవ్య) కింద రాష్ట్రంలోని నాలుగు పారిశ్రామిక పార్కులకు ఆర్థిక సహకారం అందించాలని శ్రీధర్ బాబు కేంద్రాన్ని కోరారు. ప్రస్తుతం మౌలిక వసతుల పనుల కోసం ఇంజనీరింగ్, ప్రొక్యూర్‌మెంట్, నిర్మాణ కాంట్రాక్టును జీవీపీఆర్-ఎస్ఆర్ఆర్ (జేవీ) సంస్థకు అప్పగించడంతో పనులు ప్రారంభమయ్యాయి. ఈ ప్రాజెక్టుతో జహీరాబాద్‌ను ఒక ప్రధాన తయారీ కేంద్రంగా మార్చాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది.

# అమిత్ షా ఆరోపణ

మొదటిపేజీ తరువాయి

చివరకు దేశం విడిపోయి పాకిస్థాన్ ఏర్పడింది" అని షా ఆరోపించారు. ఇప్పుడు కాంగ్రెస్ మళ్లీ అదే నిర్ణయాన్ని అమలు చేస్తోందని అన్నారు.బంకించంద్ర చటర్జీ రచించిన వందేమాతరం దేశ స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించిందని షా పేర్కొన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం కాంగ్రెస్ బంకించంద్రుడి గొప్ప రచనను మాత్రమే కాదు.. "వందేమాతరం" అంటూ ఉరికంబాలు ఎక్కిన లక్షలాది మంది స్వాతంత్ర్య సమరయోధులను కూడా అవమానిస్తోందని విమర్శించారు. ఎన్నో ఏళ్లు జైళ్లలో గడిపిన వీరుల త్యాగాలను కూడా విస్మరిస్తోందని అన్నారు.వందేమాతరం రచనకు 150 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా కేంద్ర ప్రభుత్వం చారిత్రక తప్పిదాన్ని సరిదిద్దే ప్రయత్నం చేసిందని షా తెలిపారు. దేశ ఐక్యతను మరింత బలోపేతం చేసేందుకు పూర్తి వందేమాతరాన్ని ప్రభుత్వ కార్యక్రమాల్లో పాడేలా నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. దీనికి అధికారిక మార్గదర్శకాలు కూడా జారీ చేశామని వెల్లడించారు.రాహుల్ గాంధీ నాయకత్వంలోని కాంగ్రెస్ మాత్రం పార్లమెంట్ నిర్ణయాన్ని కాదని.. 1937 నాటి పార్టీ తీర్మానాన్ని అమలు చేస్తోందని షా విమర్శించారు. కాంగ్రెస్ మళ్లీ బుజ్జగింపు రాజకీయాలను ప్రోత్సహిస్తోందని ఆరోపించారు. దేశ ప్రజలు ఈ నిర్ణయాన్ని ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్యం వచ్చిన 80 ఏళ్ల తర్వాత కూడా ఇలాంటి నిర్ణయాలను దేశ ప్రజలు సహించబోరని అన్నారు.కాగా, కాంగ్రెస్ మాత్రం తమ నిర్ణయాన్ని సమర్థించింది. 1937లో మహాత్మా గాంధీ, నెహ్రూ, రవీంద్రనాథ్ ఠాగూర్, సుభాష్ చంద్రబోస్, సర్దార్ పటేల్ తదితర అగ్రనేతలు ఉన్న సమయంలో తీసుకున్న నిర్ణయాన్నే ఇప్పుడు పాటిస్తున్నామని కేసీ వేణుగోపాల్ తెలిపారు. పార్టీ కార్యక్రమాల్లో తొలి రెండు చరణాలనే పాడతామని స్పష్టం చేశారు. వందేమాతరం, జాతీయ గీతం తమకు భావోద్వేగ అంశాలని.. బీజేపీ మాత్రం దీనిని రాజకీయ అంశంగా మార్చిందని విమర్శించారు.

### దక్షిణాది రాష్ట్రాలు ఏకతాటిపైకి రావాలి..

# మన మధ్య బలమైన సహకారం అవసరం:

మొదటిపేజీ తరువాయి

దేశ జీడీపీలో 30 శాతానికి పైగా వాటా కలిగిన దక్షిణాది రాష్ట్రాలు తయారీ, ఎగుమతులు, సేవల రంగాల్లో కేంద్రంగా నిలుస్తున్నాయని ఆయన గుర్తుచేశారు. ఆర్థిక కూటమిగా ఎదగాలి తయారీ జోన్లు, లాజిస్టిక్స్ పార్కులు, ఫ్రైట్ కారిడార్ల ద్వారా దక్షిణ ప్రాంతం ఒక సమీకృత ఆర్థిక కూటమిగా పనిచేయాలని సీఎం విజయ్ ఆకాంక్షించారు. బెంగళూరులోని బొమ్మసంద్ర నుంచి హోసూర్ వరకు మెట్రో రైలు విస్తరణను స్వాగతించిన ఆయన, ఇది అంతర్రాష్ట్ర సహకారానికి ఒక నమూనా అని అభివర్ణించారు. ఈ పనులను వేగవంతం చేయాలని అధికారులను కోరారు.'డ్రగ్స్ రహిత దక్షిణ భారతం' కోసం మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై నిఘా సమాచారాన్ని పంచుకుంటూ, కఠినంగా వ్యవహరించాలని సూచించారు. ఆన్‌లైన్‌లో మందుల విక్రయాలపై నియంత్రణ, అనధికార పంపిణీపై చర్యలు తీసుకోవాలని కోరారు. సముద్ర తీరంతో అభివృద్ధి దక్షిణాది అభివృద్ధిలో బ్లూ ఎకానమీకి ప్రాధాన్యత ఇవ్వాలని విజయ్ అన్నారు. 1,076 కిలోమీటర్ల తీరప్రాంతం ఉన్న తమిళనాడు.. పోర్టులు, తీరప్రాంత నౌకాయానం, మత్స్య పరిశ్రమ, సముద్ర ఆధారిత పరిశ్రమలు, పర్యాటకం వంటి రంగాల్లో ఇతర రాష్ట్రాలతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉందని ప్రకటించారు. ఆర్థిక సమాఖ్య విధానంపై మాట్లాడుతూ.. రాబోయే ఫైనాన్స్ కమిషన్ నిధుల కేటాయింపులో రాష్ట్రాల అవసరాలు, పనితీరు రెండింటినీ పరిగణనలోకి తీసుకోవాలని స్పష్టం చేశారు. జనాభా నియంత్రణలో విజయవంతమైన రాష్ట్రాలకు నష్టం జరగకూడదని, జీఎస్టీ తర్వాత పన్ను రేట్లను నిర్ణయించుకునే స్వేచ్ఛ రాష్ట్రాలకు ఉండాలని అన్నారు. నీట్, నదీ జలాలపై స్పష్టమైన వైఖరి అంతర్రాష్ట్ర నదీ జలాల వివాదాల్లో కోర్టు తీర్పులు, ట్రైబ్యునల్ అవార్డులను అమలు చేయడం ద్వారా దిగువ రాష్ట్రాల హక్కులను కాపాడాలని విజయ్ డిమాండ్ చేశారు. కావేరీ జలాల విషయంలో ఆదేశాలను సకాలంలో అమలు చేయాలని, ముల్లపెరియార్ డ్యామ్ భద్రత, నీటి నిల్వను 152 అడుగులకు పెంచే అంశం న్యాయస్థానాల నిర్ణయాల మేరకే జరగాలని స్పష్టం చేశారు. నీట్ పరీక్షపై తమిళనాడు వ్యతిరేకతను పునరుద్ఘాటించిన ఆయన.. ఇది గ్రామీణ, పేద విద్యార్థులకు నష్టం చేస్తుండటంతో రాష్ట్ర కోటాలోని మెడికల్, డెంటల్, ఆయుష్ సీట్లను 12వ తరగతి మార్కుల ఆధారంగా భర్తీ చేసేందుకు అనుమతించాలని కేంద్రాన్ని కోరారు. జనాభా నియంత్రణను విజయవంతంగా అమలు చేసిన కారణంగా డీలిమిటేషన్ ప్రక్రియలో ఏ రాష్ట్రం కూడా పార్లమెంటరీ ప్రాతినిధ్యాన్ని కోల్పోకుండా చట్టపరమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. "బలమైన రాష్ట్రాలతోనే దేశం బలోపేతమవుతుంది. విభేదాలను చర్చలు, పరస్పర గౌరవం, చట్ట పాలన ద్వారా పరిష్కరించుకోవడానికి తమిళనాడు సిద్ధంగా ఉంది" అని ఆయన చెప్పుకొచ్చారు.

# తెలంగాణలో దోపిడీ పాలన సాగుతోంది

మొదటిపేజీ తరువాయి

ఎవరు చెప్తే భూములను నిషేధిత జాబితాలో పెట్టారో మంత్రి పొంగులేటి చెప్పాలన్నారు. తెలంగాణలో ప్రజాపాలన లేదని.. దోపిడి పాలన ఉందని విమర్శించారు. భూదందాలు చేస్తూ ప్రజల భూములను లూటీ చేస్తున్నారని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి ఇల్లు నిషేధిత జాబితాలో చేరిందన్నారు. ప్రజలు కష్టపడి సంపాదించిన భూములు నిషేధిత జాబితాలో పెట్టారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రియల్ ఎస్టేట్ వ్యాపారంగా నడిపిస్తున్నారని వ్యాఖ్యానించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్షమాపణలు చెప్పడం సిగ్గు చేటని ఎంపీ అన్నారు. అధికారులను బాధ్యులుగా చేయడం కాదని.. దీనికి ఆదేశించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 22 ఏ జాబితాను బహిర్గతం చేయాలన్నారు. ప్రజల పక్షాన బీజేపీ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. 22 ం భూములపై సీబీఐ విచారణకు ఆదేశించాలని.. రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే జోక్యం చేసుకొని చర్యలు తీసుకోవాలన్నారు. భూములు నిషేధిత జాబితాలో పెట్టారని స్వయంగా మంత్రి కోమటిరెడ్డి బహిరంగ వ్యాఖ్యలు చేశారని అన్నారు. తెలంగాణలో భూముల పేరుమీద కుంభకోణాలు, సెటిల్మెంట్, దందాలు బయట పడుతున్నాయని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో భూములు కాజేయాలని చూస్తే రేవంత్ రెడ్డి పీసీసీగా ఉండి పోరాటం చేశారని.. భూములు కాపాడుతామని చెప్పారని గుర్తుచేశారు. ధికారంలోకి రాగానే ధరణిని బంగాళాఖాతంలో వేస్తామని రేవంత్ అన్నారని లక్ష్మణ్ తెలిపారు. గత బీఆర్ఎస్ హయాంలో 22 లక్షల ఎకరాలు నిషేధిత జాబితాలో అంటే... ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కోటి ఎకరాలను నిషేధిత జాబితాలోకి నెట్టిందని విమర్శించారు. వచ్చిన అవకాశాన్ని వినియోగించుకొని మంత్రులు దోపిడీ చేస్తున్నారని ఆరోపణలు గుప్పించారు. తెలంగాణ ప్రజల ఆస్తులు భద్రంగా ఉండాలంటే ఆర్మీని దింపాలని ఇటీవల హైకోర్టు వ్యాఖ్యలు చేసిందన్నారు. ఎవరి ఇళ్లు ఎప్పుడు నిషేధిత జాబితాలోకి వెళ్తుందో అని ప్రజలు భయపడుతున్నారని ఎంపీ లక్ష్మణ్ పేర్కొన్నారు.

# ఎర్రబెల్లి కాలువ బాటతో ఉద్రిక్తత

మొదటిపేజీ తరువాయి

జిల్లాలోని దేవరుప్పుల, కొడకండ్ల మండలకు సాగు నీరు విడుదల చేయాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేపట్టిన కాలువ బాటను సింగరాజుపల్లి గ్రామంలో పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులు తీరును నిరసిస్తూ బీఆర్ఎస్ కార్యకర్తల ధర్నా చేపట్టారు. తీవ్ర ఉద్రిక్తత నడుమ ధర్నా చేస్తున్న ఎర్రబెల్లిని అరెస్ట్ చేసి దేవరుప్పుల పోలీస్ స్టేషన్ కి తరలించారు. శాంతియుతంగా నిరసన చేస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకోవడం సిగ్గుచేటని బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. కాంగ్రెస్ పాలనలో సాగు నీరు లేక పంటలు ఎండిపోతున్నా పాలకులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యంపై బీఆర్ఎస్ తరపున ఉద్యమిస్తామన్నారు. ఎర్రబెల్లిని భేషరతుగా విడుదల చేయాలని ఆందోళనకు దిగడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. కాగా తోపులాటలో ఎర్రబెల్లికి నుదుటికి స్వల్పంగా గాయం కావడంతో పోలీసులు దవాఖానకు తరలించి చికిత్స చేయించారు.

# కమిషన్‌ల కోసమే 22 ఏ జాబితా

మొదటిపేజీ తరువాయి



కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులకు రేవంత్ రెడ్డి రిబ్బన్ కటింగ్ లు చేస్తున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన భాషను మార్చుకోవాలని, నోటిని అదుపులో పెట్టుకోవాలని శ్రీనివాస్ యాదవ్ హెచ్చరించారు. బాధ్యత గల పదవిలో ఉంటూ గౌరవం, సంస్కారం లేకుండా నోటికొచ్చినట్లు మాట్లాడటం సిగ్గుచేటని విమర్శించారు. తమకు సంస్కారం అడ్డం వస్తుందని, లేదంటే మీకన్నా ఎక్కువ మాట్లాడగలమని చెప్పారు. ప్రజాపాలన అని ఒక వైపు ప్రచారం చేసుకుంటూ మరో వైపు నిర్బంధాలు, అక్రమ కేసులు నమోదు చేస్తున్నారని విమర్శించారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని, త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణ పాఠం చెబుతారని హెచ్చరించారు.

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సాధనకు బీఎస్పీ పూర్తి మద్దతు.

### -బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె ప్రశాంత్ గౌడ్...

### -ఐదో రోజుకు చేరిన నిరసన దీక్ష..

### -నల్ల బెలూన్లు ఎగరేసి జర్నలిస్టుల వినూత్న నిరసన...

**హుజూరాబాద్, ఆగస్టు 20 ( ప్రజా విక్షణం ) :**

హుజూరాబాద్ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సాధన కోసం సాగుతున్న న్యాయపోరాటం, సామాజిక ఉద్యమానికి బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) సంపూర్ణ మద్దతు ప్రకటించింది. హుజూరాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద చేపట్టిన శాంతియుత నిరసన దీక్షలు ఐదో రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షా శిబిరాన్ని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె ప్రశాంత్ గౌడ్,బి ఎస్పీ నాయకులు,ముదిరాజ్ సంఘం ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు కొలిపాక సమ్మయ్య సందర్శించి జర్నలిస్టుల పోరాటానికి సంఘీభావం తెలిపారు.



జర్నలిస్టుల ఉద్యమాన్ని నీరుగార్చే కుట్ర...

**కలిసికట్టుగా పోరాడితేనే హక్కుల సాధన...**

ఈ సందర్భంగా పల్లె ప్రశాంత్ గౌడ్ మాట్లాడుతూ.. హక్కుల సాధనకు ఐక్య పోరాటమే ఏకైక మార్గమని స్పష్టం చేశారు. 'చలి చీమలు ఏకమై పెద్ద పామును సైతం అంతమొందించినట్లుగా' జర్నలిస్టులంతా ఏకతాటిపై నిలిచి పోరాడాలని పిలుపునిచ్చారు. జర్నలిస్టుల నిరంతర ప్రజాసేవను గుర్తించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే అధికారికంగా ఈ ప్లాట్లను మంజూరు చేసిందని, ఇవి ఏ ఒక్క రాజకీయ పార్టీయో ఇచ్చినవి కావని గుర్తుచేశారు. రాజకీయ వైషమ్యాలు ఏవైనా ఉంటే ఎన్నికల బరిలో తేల్చుకోవాలే తప్ప, ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభమైన జర్నలిస్టులను ఇబ్బందులకు గురిచేయడం హేయమైన చర్య అని కాంగ్రెస్ నేతల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

**కలాలకు ఈ దుస్థితి రావడం విచారకరం...**

నిత్యం ప్రజా సమస్యలపై గళమెత్తి, పాలకుల దృష్టికి తీసుకెళ్లే కలాలే నేడు తమ కనీస హక్కుల కోసం రోడ్డెక్కి దీక్షలు చేయాల్సి రావడం బాధాకరమన్నారు.జర్నలిస్టుల న్యాయమైన సమస్యలపై స్పందించని నాయకులు, రాజకీయ పార్టీల వార్తలను పూర్తిగా బహిష్కరించాలని సూచించారు. జర్నలిస్టుల సహాయ నిరాకరణను ఎదుర్కొని ఏ నాయకుడూ రాజకీయంగా మనుగడ సాగించలేరని హెచ్చరించారు.కాంగ్రెస్ పార్టీ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే తక్షణమే జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ ప్రణవ్ కేవలం ముఖ్యమంత్రికి, అధిష్టానానికి శుభాకాంక్షలు తెలపడానికే పరిమితం కాకుండా, ఈ వివాదాన్ని సీఎం, మంత్రుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యేలా చొరవ చూపాలని డిమాండ్ చేశారు.

**- కొలిపాక సమ్మయ్య**

ముదిరాజ్ సంఘం ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు కొలిపాక సమ్మయ్య మాట్లాడుతూ.. కాంగ్రెస్ నేత గూడూరు స్వామి రెడ్డి జర్నలిస్టుల న్యాయమైన ఉద్యమాన్ని నీరుగార్చేందుకు కృత్రిమ ఉద్యమాలను సృష్టిస్తూ పన్నాగం పన్నుతున్నారని మండిపడ్డారు. ఇప్పల నర్సింగాపూర్, దమ్మక్కపేట గ్రామాల ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ, జర్నలిస్టులకు కేటాయించిన స్థలాలు గ్రామానికి చెందినవంటూ వారిలో విషబీజాలు నాటే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. గ్రామాల ప్రజలు ఆయన మాయమాటలను నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు.

**హోరెత్తిన నినాదాలు.. నల్ల బెలూన్లతో నిరసన...**

ఐదో రోజు నిరసనలో భాగంగా జర్నలిస్టులు ఆకాశంలోకి నల్ల బెలూన్లను ఎగురవేసి వినూత్న రీతిలో తమ నిరసనను వ్యక్తం చేశారు. డప్పు చప్పుళ్లతో కాంగ్రెస్ నేత గూడూరు స్వామి రెడ్డి వైఖరికి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. తక్షణమే జర్నలిస్టుల స్థలాలపై వేసిన కోర్టు కేసును ఉపసంహరించుకోవాలని, "మా స్థలాలు మాకు ఇవ్వాలి.. మా హక్కులు కాపాడాలి" అంటూ నినదించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కళాకారుల ఆటపాటలు, గేయాలు దీక్షా శిబిరంలో పాల్గొన్న వారిని విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు, బీఎస్పీ నాయకులు గిన్నారపు మహేందర్, వేల్పుల మల్లేష్, అంబాల ప్రభాకర్,ఇల్లందుల రమేష్, మంద సమ్మయ్య,దొడ్డ సమ్మయ్య,జేఏసీ నాయకులు వేల్పుల రత్నం , చందుపట్ల జనార్ధన్,ప్రజా సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణలో 22ఎ సెక్షన్ దుర్వినియోగం

మొదటిపేజీ తరువాయి

. రెవెన్యూ శాఖలో 30 శాతం వసూళ్ల దందా సాగుతుంది. నిషేధిత జాబితా నుంచి ఆస్తులు తొలగించుకోవడానికి దళారులు 30? కమిషన్లు డిమాండ్ చేస్తున్నారని తీవ్ర ఆరోపణలు వస్తున్నాయి. 22ంపై తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని వెంటనే మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలన్నారు. దీనిపై వెంటనే స్వతంత్ర విచారణకు రేవంత్ ప్రభుత్వం ఆదేశించాలి. బాధితులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పోరాటం ఆగదు అని లేఖలో పేర్కొన్నారు.

ప్రజావీక్షణం దినపత్రిక
GENERAL NEWS
21 శుక్రవారం ఆగస్టు 2026
www.prajaveekshanam.in


## సంపాదకీయం

# ధరల పెరుగుదలను కంట్రోల్ చేసేదెవరు?

దేశంలో నిత్యావసర ధరలు విపరీతంగా పెరిగాయి. ధరలతో సామాన్యులు అల్లాడి పోతున్నారు. అయినా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ధరల కట్టడికి కనీస చర్యలు తీసుకోవడం లేదు. ఈ వ్యవహారం తమ పరిధిలో లేదన్నరీతిలో ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయి. సొంత ఎజెండాలను ముందుకేసుకుని నడుస్తున్నాయి. ప్రజలు ఏమయితేనేమి అన్న భావనలో పాలకుల తీరు ఉంది. ఎన్నికలప్పుడు మేనేజ్ చేయడం నేర్చుకున్నవారు ఆ తరవాత ప్రజలను పట్టించుకోవడం లేదు. ఎదుటి పార్టీలను బురిడీ కొట్టించడం, నానాయాగీ చేయడం తప్ప పాలన కట్టుతప్పి పోతోంది. ప్రధానంగా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో బియ్యం ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ఫైన్ రైస్ కిలో బియ్యం ధర 80 రూపాయలకు చేరింది. ఈ ధరలు మరింత పెరుగుతాయని, వందకు చేరుకుంటుందని అంటున్నారు. ఎల్‌నినోతో ఉత్పత్తి తగ్గిందన్న సాకుతో ధరలు పెంచేశారు. అలాగే ఉప్పులు పప్పులు, నూనెల ధరలు సైతం విపరీతంగా పెరిగాయి. మందుల ధరలు కూడా గుట్టుచప్పుడు కాకుండా పెంచేస్తున్నారు. ఇవన్నీ ఎవరి పరిధిలో ఉందో ప్రజలకు తెలియడం లేదు. ఇక కూరగాయల ధరలు కూడా 60 నుంచి వంద వరకు పలుకుతున్నాయి. అయితే ఎపిలో సబ్సిడీ బియ్యం పథకం ప్రారంభించారు. ఇది పెద్దగా ప్రజామోదం పొందలేదు. పాలకులు సొంత ఎజెండాతో, పార్టీ పరంగా విమర్శలు, ప్రతి విమర్శలతో బిజీగా ఉన్నారు. ఎపిలో అప్పుడే ఎన్నికలు వచ్చాయా అన్న రీతిలో వైకాపా, టిడిపి కూటమి పరస్పర విమర్శలు చేసుకుంటున్నాయి. అసెంబ్లీ నడుస్తున్నా అందులో ధరలపై ఎజెండా లేదు. తెలంగాణలో 22ఎ వ్యవహారం ముదిరింది. ప్రజలను రోడ్డుకీడ్చిన రేవంత్ సర్కార్ వారి నుంచి భూములను లాక్కునే ప్రయత్నంలో ఉందన్న ఆరోపణలు ఉన్నాయి. మంత్రులంతా వసూళ్లలో పడ్డారని, 30 శాతం కమిషన్ ప్రభుత్వం అని విపక్ష బిఆర్ఎస్ విమర్శలు చేస్తోంది. బిఆర్ఎస్‌ను విమర్శించడంలో కాంగ్రెస్ బిజీగా ఉంది. ఇక బిజెపి వందేమాతరం, డీలిమిటేషన్, కొత్త కార్యవర్గం కూర్పుతో బిజీగా ఉంది. కాంగ్రెస్ పార్టీ బిజెపిని విమర్శించడం, యువతకు క్షమాపణలు చెప్పండి అన్న పనిలో పడింది. మొత్తంగా దేశవ్యాప్తంగా రాజకీయ పార్టీలన్నీ సొంద ఎజెండాతో నడుస్తున్నాయి. అందువల్ల ధరల దాడి వాటికి పట్టడం లేదు. బిజెపి అయితే కేంద్రంలో అధికారంలో ఉన్నా ఈ వ్యవహారాలను చూడడం లేదు. పార్టీలో కొత్త కార్యవర్గం, రానున్న పలు రాష్ట్రాల ఎన్నికలతో తలమునకలుగా ఉంది. తాజాగా నియమించిన నితిన్ నబీన్ టీమ్‌లో మళ్లీ రామ్ మాధవ్‌కు చోటు కల్పించారు.దాదాపు ఆరు సంవత్సరాలుగా బీజేపీకి దూరంగా ఉన్న సిద్ధాంతకర్త రామ్ మాధవ్‌కు ఉపాధ్యక్షుడిగా స్థానం కల్పించగా,14 మంది ఉపాధ్యక్షుల్లో 11 మంది, 18 మంది ప్రధాన కార్యదర్శుల్లో 11 మందికి 'సంఘ్' వాసనలు ఉన్నాయని అంటున్నారు. ఎలాంటి సమాచారాన్ని అయినా సత్వరం ప్రచారం చేయగల, ప్రత్యర్థులపై శక్తి సామర్థ్యాలున్న ఐటీ సెల్ ఇన్‌ఛార్జి అమిత్ మాలవీయను 11సంవత్సరాల తర్వాత ఆ పదవి నుంచి తొలగించడం, దుందుడుకు భాషను ప్రయోగించే తేజస్వి సూర్యలాంటి వారిని తప్పించడం వంటివి జరిగాయి. ఒకప్పుడు వెంకయ్య, సుష్మా స్వరాజ్, అరుణ్ జైట్లీ, అనంతకుమార్ తదితర దిగ్గజ నేతలతో అలరారిన పార్టీ ఇప్పుడు పేలవంగా తయార వుతోంది. నితీన్ నబీ అధ్యక్షుడు అయ్యాక పార్టీ పెద్దగా ప్రభావశీలంగా కనిపించడం లేదు. గడచిన 12 సంవత్సరాల్లో సాధించిన విజయాలు చెప్పుకోవడానికి ఎప్పుడూ మోడీ ముందుంటారు. అయితే అందులో ధరలు తగ్గించగలిగామని ఎప్పుడూ చెప్పలేదు. ధరలపై సమీక్షకు పెద్దగా సమయం కేటాయించ లేదు. తాజాగా ఇప్పుడు దిమాగీ నక్సల్స్ మాటతో మళ్లీ కొత్త చర్చ లేపారు. అయితే మోదీ ఆ పదానికి నిర్వచనం ఇవ్వలేదు. 12 ఏళ్లు నిరాఘాటంగా పాలించిన అనుభవంతో దేశం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పెద్దగా చూసీచూడనట్లు వదిలేస్తున్నారు. కేవలం ఎన్నికలు, గెలుపు అన్న ధోరణిలో పాలన సాగిస్తున్నారు. ఈ క్రమంలో పరిశీలిస్తే పాలక పార్టీలు ఏవీ కూడా ధరల గురించి మాట్లాడడం లేదు. 80కి కిలో బియ్యం కొనడమెలా ఆలోచించడం లేదు. జిఎస్టీ వసూళ్లు పెరుగుతున్నాయా లేదా అన్నది చూసుకుంటూ మురిసిపోతున్నారు. ప్రజల విషయంలో ఇప్పటికైనా ఆలోచన చేయాలి. ధరల పెరుగుదలను అరికట్టడమెలా అన్నదానిపై దృష్టి సారించాలి. లేకుంటే వ్యాపారుల ఇష్టారాజ్యంగా మార్కెట్ మారిపోవడం ఖాయం.

# వ్యవసాయ అభివృద్ధి కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలి..





### -- అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్..

**దేవరకద్ర ఆగస్టు 20, ప్రజా విక్షణం**

వ్యవసాయ అభివృద్ధి కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అధికారులకు సూచించారు. గురువారం దేవరకద్ర నియోజకవర్గం లోని కౌకుంట్ల, చిన్నచింతకుంట మండలంలో నీటి సంరక్షణకు చేపట్టిన ఫాం పాండ్స్,ఆయిల్ ఫాం తోటలు ,కౌకుంట్ల మండల పరిధిలోని ముచ్చింతల గ్రామంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ వ్యవసాయ కుంటలు, ఫారం పాండ్స్, ఆయిల్ పామ్ తోటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ పరిశీలన సందర్భంగా, అదనపు కలెక్టర్ వ్యవసాయ కుంటల పురోగతి స్థితిగతులను సమీక్షించారు; అలాగే వాటి అమలు, వినియోగం మరియు నిర్వహణకు సంబంధించి సంబంధిత అధికారులతో చర్చించారు. ఆయన ఆయిల్ పామ్ తోటలను కూడా పరిశీలించి, రైతులు అనుసరిస్తున్న సాగు పద్ధతులను సమీక్షించారు. నీటి సంరక్షణకు , రైతులకు సాగునీటి సదుపాయాలను మెరుగుపరచడానికి వ్యవసాయ కుంట ల సమర్థవంతమైన వినియోగం యొక్క ప్రాముఖ్యతను అదనపు కలెక్టర్ స్పష్టంగా చెప్పారు. ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించడానికి మరియు మెరుగైన ఉత్పాదకతనుసాధించడానికి రైతులకు అవసరమైన సాంకేతిక మార్గదర్శకత్వం మరియు మద్దతును అందించాలని ఆయన అధికారు లకుసూచించారు.అనంతరం, అదనపు కలెక్టర్ సి.సి. కుంట మండల పరిధిలోని కురుమూర్తి గ్రామంలోని వ్యవసాయ కుంటలను పరిశీలించి, వాటి స్థితిగతులు మరియు వినియో గాన్నిసమీక్షించారు. వ్యవసాయ కుంటల సరైన నిర్వహణనునిర్ధారించాలని, అలాగే నీటి సంరక్షణ మరియు సుస్థిర వ్యవసాయ అభివృద్ధి కోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన సంబంధిత అధికారులనుఆయన ఆదేశించారు.ఈ పనులను నిశితంగా పర్యవేక్షించాలని మరియు ఈ కార్యక్రమాల ప్రయోజనాలు రైతులకు అందేలా చూడాలని అదనపు కలెక్టర్ క్షేత్రస్థాయి అధికారులను ఆదేశించారు. ఆయన వెంట ఎం.పి.డి. ఓ మండల అధికారులు ఉన్నారు.

# పోలవరం భూసేకరణలో అక్రమాలు: సీబీఐ విచారణ జరపాలి

### - మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు

**బుట్టాయగూడెం:ఆగస్టు 20(ప్రజా వీక్షణం)**

పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల కోసం చేపడుతున్న భూసేకరణ ప్రక్రియలో పెద్దఎత్తున అక్రమాలు జరుగుతున్నాయని, దీనిపై తక్షణమే సీబీఐ విచారణ జరపాలని పోలవరం మాజీ శాసనసభ్యులు తెల్లం బాలరాజు డిమాండ్ చేశారు. ఏలూరు జిల్లా బుట్టాయగూడెం మండలం దుద్దుకూరులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పోలవరం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు మాట్లాడుతూ భూసేకరణలో జరుగుతున్న మోసాలను, అధికారుల తీరును తీవ్రంగా ఎండగట్టారు. భూసేకరణలో పెద్ద ఎత్తున డబ్బు చేతులు మారుతోందని, ఈ అక్రమాలకు రెవెన్యూ అధికారులు ప్రత్యక్షంగా వత్తాసు పలుకుతున్నారని తెల్లం బాలరాజు ఆరోపించారు. తరత రాలుగా కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లోని ఆ భూములలో జీవిస్తు న్న ఆదివాసీ గిరిజనుల హక్కులను కాలరాస్తూ, ఆ భూములను ఇతరులకు ఎలా కేటాయిస్తారని నిలదీశారు. డబ్బు లిస్తే ఎలాంటి అక్రమాలకైనా ఒడిగట్టే లా ఈ వ్యవహారం నడుస్తోందని మండిపడ్డారు. అమాయక ఆదివాసి గిరిజనులను ఇబ్బంది పెట్టడానికే ఈ ప్రభుత్వం ఉందా అని ప్రశ్నిస్తూ, చంద్రబాబు నాయుడు మాటల్లో నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇస్తామని, అవకతవకలపై చర్యలు తీసుకుంటామని చెప్పినప్పటికీ... క్షేత్రస్థాయిలో మాత్రం కేవలం మాటలకే పరిమితమైందని, ఆచరణలో శూన్యమని విమర్శించారు. రెవెన్యూ అధికారులు, కూటమి నాయకులు, దళారులు, మధ్యవర్తులు ఈ అవినీతిలో కూరుకుపోయారని మండిపడ్డారు. అలాగే ఎంత పెద్ద నాయుకులయినా ఎవరూ ఎవరికి భయపడవద్దని, దళారులకు ఒక్క రూపాయి కూడా ఇవ్వాల్సిన పనిలేదని స్పష్టం చేస్తూ, ఆదివాసి గిరిజనులకు న్యాయం జరిగే వరకు పోరాడతాను అని భరోసా కల్పించారు. ప్రభుత్వం మరియు సంబంధిత శాఖలకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఈ భూసేకరణ ప్రక్రియను నిలిపివేయాలని, ఈ అక్రమాలపై సమగ్రంగా



సీబీఐ విచారణ జరిపించి, అవినీతికి పాల్పడిన బాధ్యులైన అధికారులపై మరియు నాయకులపై కఠిన చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే డిమాండ్ చేశారు.

# విద్యుత్ రంగంలో కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేయాలి

### గాజువాకలో జోనల్ విద్యుత్ కార్మికుల హెచ్చరిక

**గాజువాక ఆగస్టు 20(ప్రజా వీక్షణం)**

గాజువాక ఆటోనగర్‌లో విశాఖ జోన్ విద్యుత్ కార్మికుల జోనల్ సదస్సు అత్యంత ఉత్సాహంగా మరియు నిరసన గళాల మధ్య నిర్వహించారు. విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులను తక్షణమే సంస్థలో విలీనం చేయాలని డిమాండ్ చేస్తూ, ఆంధ్రప్రదేశ్ లోని ఐదు జిల్లాల నుంచి వందలాది మంది కార్మికులు, నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి నినాదాలతో హోరెత్తించారు. ఈ సదస్సు వేదికగా కార్మికులు మరియు సంఘ నాయకులు ప్రభుత్వ విధానాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏళ్ల తరబడి ప్రమాదకరమైన పరిస్థితుల్లో పనిచేస్తున్నప్పటికీ, తమకు తగిన గుర్తింపు, భద్రత దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాన డిమాండ్లు మరియు నినాదాలు: సంస్థలో విలీనం: విద్యుత్ రంగాన్ని నమ్ముకుని ప్రాణాలకు తెగించి పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికు లను వెంటనే ప్రభుత్వ సంస్థల్లో విలీనం చేయాలి. సమాన పనికి సమాన వేతనం: శాశ్వత ఉద్యోగులతో సమానంగా విధులను నిర్వర్తిస్తున్న కాంట్రాక్టు కార్మికులకు 'సమాన పనికి సమాన వేతనం' సూత్రాన్ని తక్షణమే అమలు చేయాలి. కాంట్రాక్టు వ్యవస్థ రద్దు : కార్మికుల శ్రమ దోపిడీకి కారణమవుతున్న కాంట్రాక్టు మరియు అవుట్‌సోర్సింగ్ వ్యవస్థను విద్యుత్ రంగం నుండి పూర్తిగా రద్దు చేయాలి. ఉద్యోగ భద్రత : కార్మికులందరికీ సమగ్ర చట్టబద్ధమైన ఉద్యోగ భద్రత కల్పించి, హెల్త్ ఇన్సూరెన్స్ మరియు ప్రమాద బీమా సౌకర్యాలు అందించాలి. హెచ్చరిక: ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి కార్మికుల న్యాయమైన డిమాండ్లను



పరిష్కరించాలని సదస్సు ద్వారా డిమాండ్ చేశారు. సమస్యలను కాలయాపన చేస్తే చూస్తూ ఊరుకోబోమని, ఐదు జిల్లాల కార్మికులను ఏకం చేసి రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున తీవ్రమైన ఆందోళనలు చేపడతామని నాయకులు ప్రభుత్వాన్ని తీవ్రంగా హెచ్చరించారు. ఈ సదస్సులో వివిధ యూనియన్‌ల ప్రతినిధులు, జోన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావీక్షణం

దినపత్రిక

# కాంగ్రెస్ కో-ఆర్డినేటర్ బండి విజయ్ ఆధ్వర్యంలో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు..





## కన్నాపురం లో స్వీట్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు

## కొయ్యలగూడెం వృద్ధాశ్రమంలో కేక్ కటింగ్

**కొయ్యలగూడెం, ఆగస్టు 20:(ప్రజా వీక్షణం)**

ఏలూరు జిల్లా కొయ్యలగూడెం మండలం కన్నాపురం గ్రామ కేంద్రంలోని సినిమా హాల్ సెంటర్లో మాజీ ప్రధాని భారతరత్న రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు.ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గ కాంగ్రెస్ కో-ఆర్డినేటర్ బండి విజయభాస్కరరావు (బండి విజయ్) ముఖ్య అతిథిగా విచ్చేసి, రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వేడుకలను ఘనంగా జరిపించారు.ఈ సందర్భంగా బండి విజయ్ మాటాడుతూ ఆయన దేశం కోసం రాజీవ్ గాంధీ అందించిన అమూల్య మైన సేవలను, ఆయన ప్రవేశపెట్టిన విప్లవాత్మక సంస్కరణలు మరియు సంక్షేమ పథకాలను స్మరించుకున్నారు. దేశాన్ని సాంకేతిక మరియు యువత భవిష్యత్తు వైపు నడిపించడంలో ఆయన చేసిన కృషి ఎప్పటికీ చిరస్మరణీయమని కొనియాడారు. ఈ వేడుకల సందర్భంగా స్థానికంగా స్వీట్లు పంపిణీ చేసి ఆనందాన్ని పంచుకున్నారు.అలాగే ఇదే సందర్భంగా కొయ్యలగూడెం మండలంలోని వృద్ధాశ్రమంలో ఘనంగా కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వృద్ధులతో కలిసి కేక్ కట్ చేసి వారికి మిఠాయిలు, అల్పాహారం అందజేసి ఆనందాన్ని పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సెల్ నాయకులు దారం సత్తిరాజు,పైడ పోతురాజు,నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు టి. రాణి రత్నప్రభ, నియోజకవర్గ పర్యవేక్షణ మెంబర్ సరియం వెంకటేశ్వరరావు, జిల్లా క్రిస్టియన్ మైనార్టీ సెల్ అమర్తల ఏసు పాదం, కిసాన్ సెల్ అధ్యక్షులు కుంజ భీమరాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రవ్వ భీమరాజు, కలము వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని వేడుకలను జయప్రదం చేశారు.

# శివారు ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యం

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 20 (ప్రజా వీక్షణం )**

నగర శివారు ప్రాంతాలను ప్రాధాన్యతా క్రమంలో ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేస్తున్నామని బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ అన్నారు. కొంపల్లి సర్కిల్ పరిధిలోని అపర్ణా పామ్ మెడోస్, అపర్ణా పామ్ గ్రోవ్స్‌లో గురువారం ఆయన పాదయాత్ర నిర్వహించారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుని, అభివృద్ధి పనులపై అధికారులతో చర్చించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గతంలో గ్రామపంచాయతీ స్థాయిలో ఉన్న కొంపల్లిని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేసి కార్పొరేషన్ స్థాయికి తీసుకొచ్చామని తెలిపారు. గత 12 ఏళ్లలో కోట్లాది రూపాయల నిధులతో నగరంతో పాటు శివారు ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పించామని పేర్కొన్నారు. అపర్ణా పామ్ మెడోస్, పామ్ గ్రోవ్స్‌లో ప్రధాన రహదారితో పాటు అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. కొంపల్లి డివిజన్‌లో మౌలిక వసతులను మరింత మెరుగుపరిచి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో డీఈ విరాట్, టీపీవో వీణ, మాజీ మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, పీఏసీఎస్ డైరెక్టర్ రవీందర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్లు సువర్ణ, ప్రవీణ్, వినోద్, చింతల దేవేందర్‌యాదవ్, మహిళా అధ్యక్షురాలు సంగీతారెడ్డి, నాయకులు పూజారి లక్ష్మణ్‌గౌడ్, వినోద్, ప్రవీణ్, షన్నుభాయ్ తదితరులు పాల్గొన్నారు.



# రాజీవ్‌గాంధీ సేవలు స్ఫూర్తిదాయకం

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 20 (ప్రజా వీక్షణం)**

గిరినగర్ డివిజన్ పరిధిలోని ఇందిరాగాంధీనగర్‌లో మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా రాజీవ్‌గాంధీ చిత్రపటానికి కూన శ్రీశైలం గౌడ్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశాభివృద్ధికి రాజీవ్‌గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ముఖ్యంగా యువతకు ప్రాధాన్యమిస్తూ సాంకేతిక రంగంలో ఆయన తీసుకొచ్చిన మార్పులు దేశ ప్రగతికి పునాది వేశాయని పేర్కొన్నారు. రాజీవ్‌గాంధీ ఆశయాలు, దేశాభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొని రాజీవ్‌గాంధీకి ఘనంగా నివాళులర్పించారు.




# ఉపాధ్యాయ పోస్టుల భర్తీతో.. విద్యా ప్రమాణాల పరిరక్షణ

**(రచయిత: హెచ్. ప్రతాప్)**

పాఠశాలలో భవనం ఉంది.. బెంచీలు ఉన్నాయి.. పుస్తకాలు ఉన్నాయి.. సాంకేతిక పరికరాలూ ఉన్నాయి. కానీ బోధించాల్సిన ఉపాధ్యాయుడు లేకపోతే ఇవన్నీ నిర్జీవమే. తరగతి గదిలో ఉపాధ్యాయుడి స్థానం ఎవరూ భర్తీ చేయలేరు. అందుకే తెలంగాణలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల భర్తీని సాధారణ నియామక ప్రక్రియగా కాకుండా విద్యా ప్రమాణాలను కాపాడే అత్యవసర చర్యగా చూడాలి.తెలంగాణ ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో సుమారు 19 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు గత విద్యా శాఖ గణాంకాలు వెల్లడించాయి. వీటిలో సెకండరీ గ్రేడ్ టీచర్ పోస్టులే 10 వేలకు పైగా, స్కూల్ అసిస్టెంట్ పోస్టులు 4,400కు పైగా ఉన్నాయి. మరోవైపు 2023లోనే ప్రభుత్వ మాధ్యమిక పాఠశాలల్లో దాదాపు 4,800 ఉపాధ్యాయ, ప్రధానోపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు నమోదైంది. అంటే సమస్య ఒక్క ఏడాదిలో ఏర్పడింది కాదు.. ఏళ్లుగా పేరుకుపోయిన లోటు.ఈ లోటు ప్రభావం ముందుగా విద్యార్థిపైనే పడుతుంది. ఒక ఉపాధ్యాయుడు రెండు, మూడు తరగతులను చూసుకోవాల్సి వస్తే వ్యక్తిగత శ్రద్ధ తగ్గుతుంది. పాఠ్యాంశాల పూర్తిస్థాయి బోధనకు సమయం సరిపోదు. పరీక్షల్లో మంచి మార్కులు సాధించడం మాత్రమే కాదు.. ఆలోచనా సామర్థ్యం, సృజనాత్మకత, ప్రశ్నించే స్వభావం కూడా దెబ్బతినే ప్రమాదం ఉంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితి మరింత సున్నితమైనది .అందుకే 'ఖాళీ ఏర్పడిన తర్వాత నియామకం' కాకుండా 'ఖాళీ ఏర్పడక ముందే ప్రణాళిక' అవసరం. పదవీ విరమణలు, బదిలీలు, పదోన్నతులు, కొత్త పాఠశాలలు, విద్యార్థుల సంఖ్యను ముందుగానే లెక్కించి ప్రతి సంవత్సరం ఉపాధ్యాయ అవసరాన్ని అంచనా వేయాలి. దీనికి అనుగుణంగా వార్షిక ఉపాధ్యాయ నియామక క్యాలెండర్ రూపొందించాలి.గణితం, విజ్ఞానం, ఆంగ్లం వంటి కీలక సబ్జెక్టుల్లో ఖాళీలను అత్యవసర ప్రాతిపదికన భర్తీ చేయాలి. మారుమూల ప్రాంతాల్లో పనిచేసే వారికి ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇవ్వాలి. అత్యవసర పరిస్థితుల్లో అతిథి ఉపాధ్యాయులను నియమించినా, అది శాశ్వత నియామకానికి ప్రత్యామ్నాయం కాకూడదు.ప్రతి పాఠశాలలో ఉపాధ్యాయుడు--విద్యార్థి నిష్పత్తి, ఖాళీలు, బోధించాల్సిన సబ్జెక్టులు ప్రజలకు అందుబాటులో ఉండేలా పారదర్శక వ్యవస్థను ఏర్పాటు చేయాలి. ఖాళీలను జిల్లా, మండలం, పాఠశాల, సబ్జెక్టు వారీగా పర్యవేక్షించే డిజిటల్ వ్యవస్థ ఉంటే సమస్యను ముందుగానే గుర్తించవచ్చు.విద్యపై పెట్టుబడి అంటే కేవలం భవనాలు నిర్మించడం కాదు.. బోధించే మనుషుల్లో పెట్టుబడి పెట్టడం. ఒక మంచి ఉపాధ్యాయుడు వందలాది జీవితాలను మార్చగలడు. అందుకే ఖాళీ పోస్టుల భర్తీని ఆలస్యం చేయడం అంటే విద్యార్థుల విలువైన విద్యా కాలాన్ని కోల్పోవడమే.తరగతి గది ఖాళీగా ఉండకూడదు.. ఉపాధ్యాయుడి కుర్చీ ఖాళీగా ఉండకూడదు. అదే తెలంగాణ విద్యా భవిష్యత్తుకు నిజమైన భరోసా

# దేవాలయ భూములపై కబ్జాదారుల కన్ను!

## 14 ఎకరాల 6 గుంటల స్థలం అన్యాక్రాంతం..

## అధికారుల నిర్లక్ష్యంపై భూముల పరిరక్షణ కమిటీ ఆగ్రహం

## అక్రమ నిర్మాణాలు కూల్చాలి.. లేదంటే ప్రజా ఉద్యమం ఉధృతం చేస్తాం

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 19 (ప్రజా వీక్షణం)**

దేవుడి భూములకే రక్షణ లేకుండా పోయిందా ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమవుతున్నా పట్టించుకునే నాథుడే లేడా? అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు, వినతిపత్రాలు ఇచ్చినా చర్యలు తీసుకోకపోవడంపై జగద్గిరిగుట్టలో ఆగ్రహం వ్యక్తమవుతోంది. శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన 14 ఎకరాల 6 గుంటల ప్రభుత్వ భూమిని కాపాడాలంటూ దేవాలయ భూముల పరిరక్షణ కమిటీ ఉద్యమానికి సిద్ధమైంది. అధికారుల నిర్లక్ష్యం వల్ల ఇప్పటికే ఆగిన ఆక్రమణలు మళ్లీ ఊపందుకుంటున్నాయని కమిటీ ఆరోపించింది.

**అధికారులకు కనిపించని ఆక్రమణలు!**

జగద్గిరిగుట్టలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన భూములు అన్యాక్రాంతానికి గురవుతున్నాయని కమిటీ సభ్యులు తెలిపారు. గత కొన్నేళ్లుగా భూముల పరిరక్షణ కోసం పోరాడుతున్నప్పటికీ సంబంధిత అధికారులు స్పందించకపోవడంతో పరిస్థితి మరింత తీవ్రమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు, రెవెన్యూ అధికారులపై ఉన్నప్పటికీ.. ఆక్రమణలపై కనీస చర్యలు లేకపోవడంపై వారు తీవ్రంగా మండిపడ్డారు.

**వినతులు ఎన్నిసార్లు ఇచ్చినా.. చర్యలు శూన్యం!**

స్థానిక రెవెన్యూ అధికారులకు పలుమార్లు వినతిపత్రాలు అందజేసినా.. చర్యలు తీసుకుంటామని చెబుతున్నారే తప్ప అక్రమ నిర్మాణాలను తొలగించడం లేదని కమిటీ ఆరోపించింది. దీంతో అధికారుల వైఖరిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయని పేర్కొంది .రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా.. దేవాలయ భూముల్లో ఏర్పడిన అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించి ప్రభుత్వ స్థలాన్ని పరిరక్షించాలని రెవెన్యూ అధికారులను డిమాండ్ చేసింది.



**హైకోర్టు ఆదేశాలున్నా.. స్పందన ఏదీ?**

హైకోర్టు ఆదేశాల నేపథ్యంలోనూ, కలెక్టర్, ఎమ్మార్వోలకు వినతిపత్రాలు అందించినప్పటికీ సమస్యపై తగిన స్పందన లేకపోవడం దురదృష్టకరమని కమిటీ పేర్కొంది. కొత్తగా వచ్చిన రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే గతంలో ఆగిపోయిన ఆక్రమణలు మళ్లీ మొదలయ్యాయని ఆరోపించింది .ఇకనైనా అధికారులు స్పందించకపోతే.. ప్రజల దృష్టిలో కబ్జాదారులకు సహకరిస్తున్నారనే భావన ఏర్పడుతుందని హెచ్చరించింది.

**ప్రజా ఉద్యమానికి శ్రీకారం...**

దేవాలయ భూములను కాపాడేందుకు జగద్గిరిగుట్ట ప్రజలంతా స్వచ్ఛందంగా ఉద్యమంలో భాగస్వాములు కావాలని కమిటీ పిలుపునిచ్చింది. భూముల పరిరక్షణ కోసం శనివారం సంతకాల సేకరణ కార్యక్రమం, ఆదివారం నుంచి రిలే నిరాహార దీక్షలు చేపట్టి అధికారులపై ఒత్తిడి తీసుకురానున్నట్లు ప్రకటించింది.ప్రభుత్వ భూముల పరిరక్షణలో అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని.. లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని కమిటీ స్పష్టం చేసింది.ఈ కార్యక్రమంలో దేవాలయ భూముల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో జనసేన నాయకుడు సతీష్, బీజేపీ నాయకుడు మాధవులు, సీపీఐ మండల సహాయ కార్యదర్శి హరినాథ్ రావు, రాములు, ఏఐటీయూసీ కార్యదర్శి శ్రీనివాస్, కోశాధికారి సదానంద్, ప్రజానాట్య మండల అధ్యక్షుడు బాబు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ నేత, మాజీ కౌన్సిలర్

## పూడి సుబ్బారావు ప్రథమ వర్ధంతి

**తాడేపల్లిగూడెం ప్రతినిధి ఆగస్టు 20**

భారత కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు, తాడేపల్లిగూడెం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ పూడి సుబ్బారావు ప్రథమ వర్ధంతి కార్యక్రమాన్ని గురువారం స్థానిక యాగర్లపల్లిలోని కామ్రేడ్ పూడి సుబ్బారావు స్మారక స్తూపం వద్ద గురువారం ఘనంగా నిర్వహించారు. ఎఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.సోమసుందర్ అరుణ పతాకాన్ని ఎగురవేశారు. సిపిఐ పట్టణ కార్యదర్శి మండల నాగేశ్వరరావు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి తాడికొండ శ్రీనివాసరావు, తదితరులు స్థూపం వద్ద పూలమాలలు వేసి నివాళులులర్పించారు. బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం, సంక్షేమం కోసం అమరజీవి పూడి సుబ్బారావు, ఆయన సతీమణి అమరజీవి పూడి ఎర్రాయమ్మ చేసిన పోరాటాలను, రెండుసార్లు సిపిఐ మున్సిపల్ కౌన్సిలర్ గా వార్డు అభివృద్ధికి పూడి సుబ్బారావు అందించిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. పూడి సుబ్బారావు కుమారులు పూడి సత్యనారాయణ, పూడి వెంకట్రావు, పూడి శ్రీనివాస్, పూడి లక్ష్మణ్ సహా కుటుంబ సభ్యులు, స్నేహితులు, అభిమానులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# రైతులకు ఇబ్బందులు లేకుండా యూరియా పంపిణీ చేయాలి

## ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

తాడేపల్లిగూడెం ప్రతినిధి ఆగస్టు 20 (ప్రజా వీక్షణం)



రైతులకు యూరియా పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ కోరారు. ప్రస్తుతం యూరియా కొనుగోలుకు అవసరమైన ధ్రువీకరణ సంకేతం (ఓటిపి) భూమి యజమాని చరవానికి రావడంతో కౌలు రైతులు యజమానులపై ఆధారపడాల్సిన పరిస్థితి నెలకొందని చెప్పారు. కొన్ని ప్రాంతాల్లో రైతు భరోసా కేంద్రాల ద్వారా, మరికొన్ని ప్రాంతాల్లో సహకార సంఘాల ద్వారా యూరియా పంపిణీ జరుగుతుండటంతో రైతుల్లో గందరగోళం ఏర్పడుతోందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఒకే విధమైన, పారదర్శకమైన యూరియా పంపిణీ విధానాన్ని అమలు చేయాలని ఫంమ్మెల్యే శాసనసభలో ప్రభుత్వాన్ని గురువారం కోరారు. పంటల నమోదు, పంటల విస్తీర్ణం ఆధారంగా ఆయా ప్రాంతాల్లో యూరియా అవసరాన్ని ముందుగానే అంచనా వేసి, రైతుల అవసరాలకు అనుగుణంగా తగినంత నిల్వలు సిద్ధంగా ఉంచాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూనే కౌలు రైతులు ఎదుర్కొంటున్న వాస్తవ సమస్యలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం సమర్థవంతమైన విధానాన్ని రూపొందించాలని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ సూచించారు.

# విన్నకోట చాందిని శ్రీ ని అభినందించిన మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్

బాపట్ల : ఆగష్టు 20 ( ప్రజా వీక్షణం )

బే ఆఫ్ బాపట్ల వెబ్ సైట్ ను రూపొందించిన విన్నకోట చాందిని శ్రీని గురువారం తన నివాసంలో మాజీ ఎమ్మెల్సీ, బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు అన్నం సతీష్ ప్రభాకర్ అభినందించారు. భవిష్యత్తులో నూతన ఆలోచనలతో ప్రజలకు అవసరమయ్యే ప్రజా సమాచారాన్ని రూపొందిస్తూ ఎందరో శాస్త్రవేత్తలను, ప్రముఖులను ఆదర్శంగా తీసుకుని ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని చాందినిశ్రీకి అన్నం సతీష్ ప్రభాకర్ తెలిపారు. చాందిని శ్రీ కి తన ప్రోత్సాహం ఎప్పుడు అందిస్తానని తెలియజేశారు.బే ఆఫ్ బాపట్ల వెబ్ సైట్ ను రూపొందించిన విన్నకోట చాందిని శ్రీని గురువారం తన నివాసంలో మాజీ ఎమ్మెల్సీ, బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు అన్నం సతీష్ ప్రభాకర్ అభినందించారు. భవిష్యత్తులో నూతన ఆలోచనలతో ప్రజలకు అవసరమయ్యే ప్రజా సమాచారాన్ని రూపొందిస్తూ ఎందరో శాస్త్రవేత్తలను, ప్రముఖులను ఆదర్శంగా తీసుకుని ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని చాందినిశ్రీకి అన్నం సతీష్ ప్రభాకర్ తెలిపారు.చాందిని శ్రీ కి తన ప్రోత్సాహం ఎప్పుడు అందిస్తానని తెలియజేశారు.



# టిడ్కో హౌసింగ్ లో కొత్త పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలి!..

## చిలకలూరిపేట మునిసిపల్ కమిషనర్ కి వినతిపత్రం సమర్పించిన నవతరం పార్టీ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం

చిలకలూరిపేట : ఆగష్టు 20 ( ప్రజా వీక్షణం )

చిలకలూరిపేట పట్టణ టిడ్కో హౌసింగ్ కాలనీలో కొత్త పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని కనీస వసతులు ఏర్పాటు చేయాలని,ప్రభుత్వం పాఠశాల,గ్రంథాలయం, వైద్యశాల ఏర్పాటు చేయాలని మునిసిపల్ కమిషనర్ పి. శ్రీహరిబాబుకి వినతిపత్రం నవతరం పార్టీ జాతీయ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం సమర్పించారు.సుమారుగా 4000 మంది పైగా నివాసం ఉండే చోట పోలింగ్ బూత్ లేకపోవడం వల్ల వాళ్ళు ఓటు హక్కు ఉపయోగించుకునేందుకు ఇబ్బందిగా ఉంటుంది అని వివరించారు.కనీసం ప్రయాణం చేసేందుకు కూడా ప్రభుత్వం తగిన ఏర్పాట్లు చేయలేదని తెలిపారు.కలెక్టర్,ఎన్నికల కమిషనర్ దృష్టికి సమస్యలు తీసుకెళ్లి పరిష్కారం చేయాలన్నారు.నవతరం పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన టైగర్ వాక్ కార్యక్రమంలో భాగంగా మునిసిపల్ పరిధిలో సమస్యలు తెలుసుకుని పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు.



# వాటర్ ట్యాంకర్ ఢీకొని 8 ఏళ్ల బాలిక మృతి

## బాధ్యులను వెంటనే అరెస్ట్ చేయాలి

## జై భీమ్ రావ్ భారత పార్టీ జిల్లా అధ్యక్షులు పర్రె కోటయ్య డిమాండ్

బాపట్ల : ఆగష్టు 20 ( ప్రజా వీక్షణం )



బాపట్ల జిల్లా,బాపట్ల నియోజకవర్గం ,కర్లపాలెం మండలం, బుద్ధం గ్రామంలో వాటర్ ట్యాంకర్ ఢీకొని మృతి చెందిన 8 సంవత్సరాల బాలిక చేవూరి లక్ష్మీ ప్రసన్న మృతదేహానికి జై భీమ్ రావ్ భారత పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు డాక్టర్ పర్రె కోటయ్య నివాళులర్పించి,ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా డాక్టర్ పర్రె కోటయ్య మాట్లాడుతూ, బాలిక మృతికి కారణమైన వాటర్ ట్యాంకర్ డ్రైవర్ నిర్లక్ష్యంపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులను తక్షణమే అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.స్థానిక ఎమ్మెల్యే ప్రవేశపెట్టిన వాటర్ ట్యాంకర్ల ద్వారా గ్రామాల్లో ప్రజలకు తక్కువ ధరకు మంచినీరు అందించే కార్యక్రమం జరుగుతున్నప్పటికీ, వాహనాల నిర్వహణ, డ్రైవర్ల బాధ్యత విషయంలో నిర్లక్ష్యం ఉండకూడదన్నారు. డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా ఒక చిన్నారి ప్రాణాలు కోల్పోవడం అత్యంత విషాదకరమని ఆవేదన వ్యక్తం చేశారులక్ష్మీ ప్రసన్న కుటుంబ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే బాధిత కుటుంబానికి అండగా నిలవాలని డిమాండ్ చేశారు. కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం,కుటుంబానికి స్థలం కేటాయించి గృహం నిర్మించి ఇవ్వడం,అదేవిధంగా తగిన ఆర్థిక నష్టపరిహారం అందించాలని జై భీమ్ రావ్ భారత పార్టీ తరపున స్థానిక సర్పంచ్ ముసలి గారిని, బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యేను కోరినట్లు తెలిపారు.ఈ డిమాండ్లపై స్థానిక సర్పంచ్ సానుకూలంగా స్పందించి,బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా తన వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారని డాక్టర్ పర్రె కోటయ్య తెలిపారు బాలిక కుటుంబానికి న్యాయం జరిగే వరకు జై భీమ్ రావ్ భారత పార్టీ అండగా ఉంటుందని, అవసరమైతే ప్రజాస్వామ్య పద్ధతిలో తదుపరి ఉద్యమ కార్యాచరణను చేపడతామని డాక్టర్ పర్రె కోటయ్య స్పష్టం చేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసైనికుల ఆత్మగౌరవాన్ని నిలబెట్టేలా సమిష్టిగా ముందుకు సాగుతాం.......

## ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

పోలవరం నియోజకవర్గం :ఆగష్టు 20(ప్రజా వీక్షణం)

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి జనసేన లెజిస్లేటర్ పార్టీ సమావేశంలో కీలక అంశాలపై పార్టీ ఎమ్మెల్యేలంతా కలిసి లోతుగా చర్చించారు. ఈ సమావేశంలో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ... ఎన్నికల సన్నద్ధత, పార్టీ బలోపేతం, క్షేత్రస్థాయిలో జనసైనికుల భాగస్వామ్యం, స్థానిక సమస్యలు తదితర అంశాలపై సమగ్రంగా చర్చించి భవిష్యత్ కార్యాచరణపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు.?స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసే దిశగా ప్రతి జనసైనికుడు, నాయకుడు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పిలుపునిచ్చారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుంటూ, ప్రజా సంక్షేమం మరియు అభివృద్ధిని ప్రధాన అజెండాగా చేసుకుని ముందుకు సాగాలని చర్చించారు.జనసైనికుల పోరాట స్ఫూర్తి, కష్టపడిన తత్వం, ఆత్మగౌరవం జనసేన పార్టీకి ప్రధాన బలమని ఆయన అభిప్రాయపడ్డారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసైనికుల పోరాట స్ఫూర్తిని కొనసాగించేలా, వారి ఆత్మగౌరవాన్ని కాపాడేలా సమిష్టిగా నిర్ణయాలు తీసుకుని ముందుకు వెళ్తామని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు స్పష్టం చేశారు.గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేస్తూ, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని సమావేశంలో కోరారు. ఎన్నికలను ఐక్యత, సమన్వయం, క్రమశిక్షణతో ఎదుర్కొని జనసేన పార్టీకి మరింత బలమైన పునాది వేయాలని ఈ సందర్భంగా నిర్ణయించారు.



# కొమరం అర్జున్ రావును పరామర్శించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

దమ్మపేట, ఆగష్టు 20:(ప్రజా వీక్షణం)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం పార్కలగండి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్ (బి ఎల్ ఏ ) కొమరం అర్జున్ రావు గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ ఇంటి వద్దే విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ వెంటనే స్పందించి, స్వయంగా అర్జున్ రావు నివాసానికి వెళ్లారు.ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుంటూ, వైద్యుల సూచనల మేరకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ధైర్యం చెప్పారు. పార్టీ శ్రేణులకు ఎప్పుడూ అండగా ఉంటామని భరోసా కల్పించారు. అర్జున్ రావు త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ప్రజాక్షేత్రంలోకి రావాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ సర్పంచ్ కోర్స సాగర్, యూత్ కాంగ్రెస్ నాయకులు శివాజీ, నాగేంద్ర, అలాగే పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# దేవోక్తి ఛారిటబుల్ ట్రస్ట్ సేవలకు 'సేవా సామ్రాట్ పురస్కార్' ఘన సత్కారం!

హైదరాబాద్: ఆగష్టు 20(ప్రజా వీక్షణం)

సమాజహితమే ధ్యేయంగా నిస్వార్థ సేవనందిస్తున్న తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు మండలం చిడిపి మరియు దొమ్మేరు ప్రాంతానికి చెందిన దేవోక్తి ఛారిటబుల్ ట్రస్ట్ సేవలను గుర్తించి, హైదరాబాద్‌లోని జీవన వాహిని చారిటబుల్ ట్రస్ట్ యాజమాన్యం ఆ ట్రస్ట్‌ను లి'సేవా సామ్రాట్ పురస్కార్'లితో ఘనంగా సత్కరించింది. ?దాతల సహకారంతో సమాజానికి అందిస్తున్న పలు సేవా కార్యక్రమాలను అభినందిస్తూ ఈ పురస్కారాన్ని అందజేశారు. ఈ వేడుకలో దేగపాటి సందీప్, వైద్యులు న్యాయవాది సురేష్, దేవోక్తి ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మరియు చైర్మన్ ప్రత్తిపాటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్‌కు ఈ అరుదైన గౌరవం దక్కడం పట్ల నిర్వాహకులు హర్షం వ్యక్తం చేస్తూ, ఈ ఘనత సాధించడంలో భాగమైన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా దేవోక్తి ఛారిటబుల్ ట్రస్ట్ తరపున తాళ్లపూడికి చెందిన విశిష్ట దాత డాక్టర్ వై.ఎన్. మూర్తి గారు (మంగన్న సర్జికల్ మరియు మెటర్నిటీ నర్సింగ్ హోమ్), అంక బాబు గారు, ప్రవీణ్, జోడాల వెంకటేశ్వరరావు, ట్రస్ట్ బృంద సభ్యులు, సహకారులు, దాతలు, పత్రికా విలేకరులు మరియు ప్రత్యక్షంగా, పరోక్షంగా సేవా కార్యక్రమాలకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు."మీ అందరి ప్రేమ, ఆశీస్సులు, ప్రోత్సాహం మరియు సహకారంతో భవిష్యత్తులో కూడా మరింత మంది నిరుపేదలు, దివ్యాంగులు మరియు అవసరంలో ఉన్నవారికి సేవ చేయడానికి దేవోక్తి ఛారిటబుల్ ట్రస్ట్ ఎల్లప్పుడూ ముందుంటుంది. 'మానవ సేవే మాధవ సేవ' అనే ఆశయంతో మా సేవా ప్రయాణం నిరంతరం కొనసాగుతుంది."అని ప్రత్తిపాటి నాగరాజు తెలిపారు.అలాగే సంప్రదించాలి అనుకుంట్టే ?ఫోన్ నంబర్: 9391089381 ప్రత్తిపాటి నాగరాజు వ్యవస్థాపకులు మరియు చైర్మన్ (తండ్రి పేరు: రాంబాబు) చిరునామా: చిడిపి మరియు దొమ్మేరు, కొవ్వూరు మండలం, తూర్పుగోదావరి జిల్లా.




# ఎలిమెంటరీ పాఠశాలలో ఎగ్జామ్స్ ప్యాడ్,పెన్నులు అందజేత

బాపట్ల : ఆగష్టు 20 ( ప్రజా వీక్షణం )

గురువారం బాపట్ల పట్టణంలోని ఆంధ్ర కేసరి నగర్ లో ఉన్న ఎలిమెంటరీ పాఠశాలలో పిల్లలకి సమాజ సేవకురాలు బండ్రెడ్డి రజని బాగా చదివే పిల్లలకు ఎగ్జామ్ ప్యాడ్స్,పెన్స్ అందజేసి అందరికి పండ్లు పంచారు.అలాగే ఆయమ్మకి చీర అందచేశారు.ఈ సందర్భంగా రజని మాట్లాడుతూ...నేటి పిల్లలే రేపటి పౌరులు అని,బాగా చదువుకుని తల్లిదండ్రులకి మరియు ఉపాధ్యాయులకి మంచి పేరు తేవాలని అన్నారు.చిన్నప్పటి నుండే సేవా దృక్పథం కలిగి ఉండాలని అన్నారు.




# ఎస్ ఐ ఆర్ పై అఖిలపక్ష సమావేశం నిర్వహించిన అడిషనల్ కలెక్టర్

దేవరకద్ర ఆగస్టు 20 ప్రజా వీక్షణం

ఎస్ ఐ ఆర్ పై ప్రత్యేక ఓటర్ సవరణ కార్యక్రమం గురించి మహబూబ్నగర్ అడిషనల్ కలెక్టర్ మధుసూదన్ నాయక్, దేవరకద్ర తాహసిల్దార్ కార్యాలయంలో గురువారం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల ఓటర్ లిస్ట్ కు సంబంధించి డ్రాఫ్ట్ రావడం జరిగింది అని అందులో ఏవైనా మార్పులు చేర్పులు ఉంటే నాయకులు అధికారులకు తెలపాలని ఆయన కోరారు. ఫైనల్ ఓటర్ లిస్ట్ జాబితా వచ్చేనెల 19 వరకు వస్తుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు తాహ సిల్దార్ మహ్మద్ హర్షద్, ఉప తహసిల్దార్ దీపిక,ఎంపీడీవో శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు, ఆర్ ఐ లు శరత్ నాయక్, ఎన్నికల డి టి ఖాదర్, వివిధ రాజకీయ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా

నందిగామ, ఆగస్టు 20 (ప్రజా వీక్షణం):

ఎన్టీఆర్ జిల్లా నందిగామలో భారతదేశ సాంకేతిక రంగానికి ఆద్యుడిగా, మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ ఎనుబై రెండవ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నందిగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి నియోజకవర్గ ఇన్‌చార్జి మంద వజ్రయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘన నివాళులర్పించిన అనంతరం కేక్ కట్ చేసి ఆయన సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, దేశ సమగ్ర అభివృద్ధికి, ముఖ్యంగా యువతకు సాంకేతిక అవకాశాలు కల్పించడంలో మరియు సమాచార సాంకేతిక రంగం అభివృద్ధికి రాజీవ్ గాంధీ చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ప్రవేశపెట్టిన ఆధునిక సాంకేతిక విధానాలే నేడు దేశ పురోగతికి బాటలు వేశాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నందిగామ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ పాలేటి సతీష్, జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ చైర్మన్ తుమ్మల నాగేశ్వరరావు, చందర్లపాడు మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వేల్పుల శ్రీహరి, కంచికచర్ల మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి యద్దనపూడి కృష్ణారావు, సీనియర్ నాయకులు వరదబోయిన చిట్టిబాబు, పెసరవెల్లి శ్యాంబాబు, కనకపూడి వెంకటేశ్వరరావు, నారిశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# పోలవరం గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక:....

## మంత్రి గుమ్మడి సంధ్యారాణిని కలిసిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

అమరావతి ఆగస్టు 20(ప్రజా వీక్షణం)

ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి, గిరిజనుల మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా స్థానిక ఎమ్మెల్యే చిర్రి బాలరాజు రాష్ట్రవ్యాప్తంగా కీలక భేటీలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా అమరావతిలోని వెలగపూడి సచివాలయంలో గల రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖా మంత్రి గుమ్మడి సంధ్యారాణిని ఆయన మర్యాదపూర్వకంగా కలిసి, నియోజకవర్గ సమస్యలపై వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా పోలవరం నియోజకవర్గంలోని ఐటీడీఏ పరిధిలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులు, గిరిజన ప్రాం తాల మౌలిక వసతుల అభివృద్ధి, ప్రజలకు అవసరమైన ప్రభుత్వ సంక్షే మ కార్యక్రమాల అమలు తదితర అంశాలను ఎమ్మెల్యే మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. నియోజకవర్గంలోని గిరిజన గ్రామాల్లో రహదారులు, తాగు నీరు, విద్య, వైద్యం, మౌలిక వసతులు తదితర రంగాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు అవసరమైన చర్యలు తీసుకో వాలని ఆయన కోరారు. అలాగే ఐటీడీఏ పరిధిలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి అంశాలపై కూడా మంత్రితో సవివరంగా చర్చించారు.పోలవరం నియోజకవర్గంలోని గిరిజన ప్రజల సంక్షేమం, సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వ ం తరపున పూర్తి సహకారం అందిం చాలని ఎమ్మెల్యే కోరగా, సంబంధిత అంశాలను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి గుమ్మడి సంధ్యారాణి హామీ ఇచ్చారు. ఈ సమావేశం ద్వారా పోలవరం నియోజ కవర్గంలోని గిరిజన ప్రాంతాల రూపురేఖలు మారతాయని, అభివృద్ధి పనులకు మరింత ప్రాధాన్యత లభిస్తుందని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తెలిపారు .అంతేకాకుండా నియోజకవర్గంలోని ప్రతి గిరిజన కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా నిరంతరం శ్రమిస్తామని ఎమ్మెల్యే కార్యవర్గ వర్గాలు వెల్లడించాయి.



# హోమ్ గార్డుల బదిలీలపై తక్షణమే స్పందించాలి:...






## ఎమ్మెల్యే పి.విష్ణు కుమార్ రాజు డిమాండ్

అమరావతి:ఆగస్టు 20(ప్రజా వీక్షణం)

రాష్ట్ర విభజన జరిగి ఇన్ని సంవత్సరాలు గడుస్తున్నా, ఇప్పటికీ సొంత ప్రాంతాలకు దూరంగా పనిచేస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్న హోమ్ గార్డుల సమస్యపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని బిజెపి నేత, ఎమ్మెల్యే పి.విష్ణు కుమార్ రాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ హోమ్ వ్యవహారాలు మరియు విపత్తు నిర్వహణ శాఖ మంత్రులకు ప్రత్యేకంగా లేఖ రాశారు.బదిలీ కాని సిబ్బంది: 2014 జూన్‌లో రాష్ట్ర విభజన జరిగినప్పుడు అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగులను వారి స్థానిక ప్రాంతాలకు బదిలీ చేసినప్పటికీ, హోమ్ గార్డుల విషయంలో మాత్రం ఆ ప్రక్రియ నిలిచిపోయిందని లేఖలో పేర్కొన్నారు.కుటుంబాలకు దూరం: కుటుంబాలను తమ సొంతూళ్లలోనే వదిలిపెట్టి, తెలంగాణ ప్రాంతంలో రెండు వందల మంది ఆంధ్ర ప్రాంత హోమ్ గార్డులు, అదేవిధంగా ఆంధ్రప్రదేశ్‌లో రెండు వందల మంది తెలంగాణ ప్రాంత హోమ్ గార్డులు విధులు నిర్వహిస్తు న్నారు .తీవ్ర ఇబ్బందులు : తక్కువ వేతనాలు పొందుతుండటం వల్ల వేర్వేరు ప్రాంతాల్లో కాపురాలు పెట్టడం ఆర్థికంగా భారంగా మారిందని, ప్ర యాణ ఖర్చులు తలకు మించిన భార మయ్యాయని తెలిపారు. కుటుంబ బాధ్యతలు గాలికి : సొంత ఊళ్లకు దూరంగా ఉండటం వల్ల వృద్ధులైన తల్లిదండ్రుల అనారోగ్యాన్ని చూసుకోవ డం మరియు పిల్లల చదువుల పర్యవేక్షణ కష్టమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.?తక్కువ వేతనంతో సేవలు అందిస్తున్న ఈ ఉద్యోగుల కష్టాలను మానవతా దృక్పథంతో పరిశీలించి, ఇరు రాష్ట్ర ప్రభుత్వాలు పరస్పరం సమన్వయం చేసుకుని వెంటనే పరస్పర బదిలీలకు ఉత్తర్వులు జారీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ లేఖ ప్రతులను పోలీసు ప్రధానాధికారి (మంగళగిరి) మరియు హోమ్ గార్డ్స్ సంఘానికి కూడా పంపినట్లు ఆయన వెల్లడించారు.

# వడ్డీ రఘురాం నాయుడి పరామర్శలు

తాడేపల్లిగూడెం ప్రతినిధి, ఆగస్టు 20 (ప్రజా వీక్షణం)

తాడేపల్లిగూడెం మండల పరిధిలో ఇటీవల మృతి చెందిన పలువురి కుటుంబాలను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తాడేపల్లిగూడెం నియోజకవర్గ సమన్వయకర్త వడ్డీ రఘురాం నాయుడు గురువారం పరామర్శిం చారు.నవాబుపాలెం గ్రామానికి చెం దిన బండి మురళీకృష్ణ మాతృ మూర్తి కమలావతి, బంగారుగూడెం గ్రామానికి చెందిన కాసగాని దుర్గా రావు మాతృమూర్తి గంగారత్న ం, వీరంపాలెం గ్రామానికి చెందిన అన్నెం శ్రీరాములు ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకున్న రఘు రాం నాయుడు ఆయా కుటుంబాల ఇళ్లకు వెళ్లారు. మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృతు ల కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. వారి కుటుంబాలకు పార్టీ తరఫున అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







# దోమ చిన్నదే... ముప్పు పెద్దది!





## ధర్మాజీగూడెం ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ప్రపంచ దోమల దినోత్సవం ఘన నిర్వహణ

చింతలపూడి, ఆగస్టు 20(ప్రజా వీక్షణం)

"దోమల నియంత్రణ కేవలం ఆరోగ్య సిబ్బంది బాధ్యతే మాత్రమే కాదు... సమాజంలోని ప్రతి పౌరుని బాధ్యత" అని స్పష్టం చేశారు. ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా ధర్మాజీగూడెం ప్రభుత్వ జూనియర్ కాలేజీలో చింతలపూడి సబ్ యూనిట్ మలేరియా అధికారి ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. దోమ చిన్నదే అయినప్పటికీ దాని కాటు మాత్రం పెద్ద ముప్పు అని, దీని ద్వారా మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా, బోధవ్యాధి, మెదడు వాపు వంటి ప్రాణాంతక వ్యాధులు సంభవిస్తాయని హెచ్చరించారు.అలాగే ప్రతి శుక్రవారం మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇంట్లోని ఫ్రిజ్‌లు, కూలర్లు, పూలకుం డీలు, పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, నీటి తొట్టెలు, ఓపెన్ కంటైనర్లు మరియు నిర్మాణ ప్రదేశాలలో నీరు నిల్వకుండా ఎప్పటిక ప్పుడు తొలగించాలని సూచించారు. ఎవరికైనా జ్వరం వస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే రక్త పరీక్షలు చేయించుకోవాలని, వైద్యుల సలహా మేరకు మందులు వాడి జ్వర రహిత సమాజంగా తీర్చిదిద్దేందుకు సహకరించాలని కోరారు. సరిగ్గా 1897వ సంవత్సరం ఇదే రోజున దోమల వల్లే మలేరియా వస్తుందని సర్ రోనాల్డ్ రాస్ కనుగొన్న శాస్త్రవేత్త అని ఈ సందర్భంగా గుర్తుచేశారు.ఈ అవగాహన సదస్సు అనంతరం కాలేజీ నుండి గ్రామంలోని ప్రధాన సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి, మలేరియా నివారణ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కాలేజీ అధ్యాపకులు జి. డేవిడ్, సూపర్వైజర్ కె. రాణి, సబ్ యూనిట్ హెచ్.ఏ. కె. శ్రీనివాస రావు, జగదీష్, విమల మరియు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు..

దేవరకద్ర ఆగస్టు 20 ప్రజా వీక్షణం

భారత రత్న, ఆధునిక సమాచార సాంకేతిక విప్లవ పితామహుడు, మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 82వ జయంతి వేడుకలు దేవరకద్ర మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ?ఈ సందర్భంగా నాయకులు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కేక్ కట్ చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ. దేశానికి కంప్యూటర్, ఐటీ రంగాన్ని పరిచయం చేసి సాంకేతిక విప్లవానికి శ్రీకారం చుట్టిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. 18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించి యువతను భాగస్వాములను చేశారని, దేశ సమగ్రత కోసం ప్రాణాలర్పించారని గుర్తుచేసుకున్నారు. తదుపరి ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ దమయంతి గోవర్ధన్ రెడ్డి, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ప్రజావీక్షణం దినపత్రిక

GENERAL NEWS

21 శుక్రవారం ఆగస్టు 2026 | 7 | www.prajaveekshanam.in

# అశ్వరావుపేటలో విద్యార్థుల సంక్షేమమే ధ్యేయం:...





## విద్యా సామగ్రిని పంపిణీ చేసిన మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు!

అశ్వరావుపేట:ఆగష్టు 20(ప్రజా వీక్షణం)

అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ మార్గనిర్దేశంలో, విద్యార్థుల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమం అశ్వరావుపేటలో జోరుగా సాగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొని, విద్యార్థులకు నోట్‌బుక్స్, స్కూల్ బ్యాగులు, మరియు షూస్‌ను అందజేశారు.విద్యార్థుల భవిష్యత్తుకు ప్రభుత్వం అండ: జూపల్లి రమేష్ బాబు ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో జూపల్లి రమేష్ బాబు మాట్లాడుతూ, విద్యార్థులు చదువులో రాణించి, గొప్ప లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. పేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యా సామగ్రి అందించడం ద్వారా వారిపై ఆర్థిక భారం తగ్గించడమే కాకుండా, విద్య పట్ల వారిలో ఆసక్తిని పెంపొందించడం ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఎల్లప్పుడూ వారి భవిష్యత్తుకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. భాగస్వాములైన నాయకులు: ఈ కార్యక్రమంలో జూపల్లి రమేష్ బాబు తో పాటు కాంగ్రెస్ పార్టీ మండల యూత్ నాయకులు జూపల్లి ప్రమోద్, అశ్వరావుపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ నండ్రు రమేష్, వినాయకపురం సర్పంచ్ కోవాసి రాజు, నరాల శ్రీనివాసరావు, నల్లపు నరసింహారావు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రుల హర్షం తమ పిల్లలకు అవసరమైన విద్యా సామగ్రిని నేరుగా అందించి ప్రోత్సహించిన జూపల్లి రమేష్ బాబు కి మరియు ప్రభుత్వానికి విద్యార్థులు, తల్లిదం డ్రులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ఈ కార్యక్రమం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

## రాజీవ్ గాంధీ చేసిన సేవలు మరువలేనివి..

దేవరకద్ర ఆగస్టు 20 ప్రజావి క్షణం

స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి రాహుల్ గాంధీ దేశానికి ఆయన చేసిన సేవలు మరువలేనని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఓబీసీ ఉపాధ్యక్షుడు గద్వాల జిల్లా అబ్జర్వర్ రాజమూరి శ్రీనివాసులు అన్నారు. గురువారము ఆయన జిల్లా కేంద్రంలో రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన ప్రధానమంత్రి ఉన్నప్పుడు దేశం ఎంతో అభివృద్ధి చెందిందని ఆయన అన్నారు. ఆయన చేసిన సేవలు ఇప్పటికైనా ప్రజలు మర్చిపోలేకపోతున్నారని ఆయన అన్నారు.




## నిరంజన్ ను సన్మానించిన కురువ యాదవ యువకులు..

దేవరకద్ర ఆగస్టు 20 ప్రజా విక్షణం

దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో గురువారము తెలంగాణ రాజ్యాధికార పార్టీ పట్టణ అధ్యక్షులు నిరంజన్ ను, నరసింహులు, కురువ యాదవ్ యువకులు శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం యువకులు తదితరులు పాల్గొన్నారు.



# తిరుమలకుంటలో జర్నలిస్ట్ సతీష్ కుటుంబాన్ని కలిసిన మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు; కోదండ రామాలయ నిర్మాణానికి భారీ హామీ





అశ్వారావుపేట, ఆగస్టు 20:(ప్రజా వీక్షణం)

అశ్వారావుపేట మండలం తిరుమలకుంట గ్రామానికి చెందిన గడ్డం పుల్లారావు--లక్ష్మీకాంతం దంపతుల తనయుడు, జర్నలిస్ట్ గడ్డం సతీష్ స్వగృహానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, బూర్గంపహాడ్--అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు విచ్చేశారు. ఈ సందర్భంగా సతీష్ కుటుంబ సభ్యులు తాటి వెంకటేశ్వర్లుకు ఆత్మీయ స్వాగతం పలికారు .అనంతరం కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్న తాటి వెంకటేశ్వర్లు, సతీష్ కుటుంబ సభ్యులతో కాసేపు సరదాగా ముచ్చటించారు. అందరి యోగక్షేమాలను ఆప్యాయంగా అడిగి తెలుసుకుంటూ, వారితో ఎంతో సమయాన్ని గడిపారు. తాటి వెంకటేశ్వర్లు తమ ఇంటికి రావడం పట్ల సతీష్ కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం ఎంతో ఆహ్లాదకర వాతావరణంలో సాగింది. మరోవైపు, ఇదే కార్యక్రమంలో తోగ్గూడెం గ్రామంలో నిర్మాణంలో ఉన్న కోదండ రామాలయం కమిటీ సభ్యులు తాటి వెంకటేశ్వర్లును కలిశారు. ఆలయ నిర్మాణానికి తక్షణ సహాయం అందించాలని వారు కోరగా, ఆయన సానుకూలంగా స్పందించారు. భవిష్యత్తులో ఆలయ నిర్మాణానికి తమ వంతు సహాయం తప్పకుండా అందిస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జుజ్జురి వెంకన్న బాబు, సున్నం రామలక్ష్మయ్య, పానుగంటి లక్ష్మణ్‌రావు, మాడి ముత్యాలరావు, మడకం ముత్యాలరావు, చెన్నారావు, కొనకళ్ల శ్రీనివాస్, కక్కిరాల లక్ష్మీనారాయణ, జుజ్జురి సాయి, పానుగంటి చెన్నకేశవులు, కుర్సం వీరరాజు, గొల్లపల్లి మహేష్, నాగుల సాయి తదితరులు పాల్గొన్నారు.

## యాంటీ డ్రగ్ అవగాహన లో హన్మకొండ ఎస్ హెచ్‌ఓకు రాష్ట్రస్థాయి గుర్తింపు

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 20 (ప్రజా వీక్షణం న్యూస్)

మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమాల్లో విశేష కృషి చేసినందుకు హన్మకొండ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ మచ్చ శివకు మార్ రాష్ట్రస్థాయి గుర్తింపు పొందారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గత జూన్‌లో తెలంగాణ వ్యాప్తంగా ఈగల్ ఫోర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన యాంటీ డ్రగ్ అవేర్‌నెస్ కార్యక్రమాల్లో ఉత్తమంగా పనిచేసిన టాప్-10 పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓలను ఎంపిక చేశారు.హన్మకొండ పరిధిలో విద్యార్థులు, యువత, ప్రజలకు డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవ గాహన కల్పించేందుకు విద్యాసంస్థలు, వివిధ ప్రాంతాల్లో శివకుమార్ ప్రత్యేక చొరవతో విస్తృత కార్యక్రమాలు నిర్వహించా రు. ప్రజలను, విద్యార్థుల ను భాగస్వామ్యం చేస్తూ డ్రగ్స్‌కు దూరంగా ఉండేలా చైతన్యం కల్పించారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్ లోని కమాండెంట్ కంట్రోల్ కాన్ఫరెన్స్ హాల్‌లో గురువా రం నిర్వహించిన కార్యక్ర మంలో ఈగల్ ఫోర్స్ డైరె క్టర్ సందీప్ శాండిల్య చేతు ల మీదుగా ఎస్‌హెచ్‌ఓ మచ్చ శివకుమార్‌కు ప్రశం సా పత్రంతో పాటు నగదు బహుమతి అందజేశారు. అలాగే సీసీఆర్‌బీ ఏసీపీ డేవిడ్ రాజ్‌కు కూడా ప్రశం సా పత్రం, క్యాష్ రివార్డు అందించారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో హన్మ కొండ పోలీసుల కృషికి ఈ గుర్తింపు ప్రోత్సాహంగా నిలిచింది.



# ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి సమన్వయంతో చర్యలు






ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 20 (ప్రజా వీక్షణం న్యూస్)

ట్రైసిటీ పరిధిలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారం, రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత శాఖల అధి కారులు సమన్వయంతో పనిచేయాలని పోలీస్ కమి షనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ సూచించారు. గురువారం ఆమె ఆధ్వ ర్యంలో ప్రత్యేక ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సమావేశం నిర్వహించారు. బ్లాక్ స్పాట్లు, ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్డు ఆక్రమ ణలు, పార్కిం గ్, రోడ్డు మరమ్మతులు, యూ-టర్న్ వద్ద సోలార్ బ్లింకర్లు, ఆటో స్టాండ్ల ఏర్పాటుపై చర్చించారు. ట్రైసిటీలో రాత్రివేళ వెలు తురు లేని 159 ప్రాంతాల ను గుర్తించినట్లు కమిషనర్ తెలిపారు. ఆయా ప్రాంతాల్లో వీధి దీపాలు ఏర్పాటు చేయడంతో పాటు ప్రమాద కర ప్రాంతాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.సమావేశంలో జిడబ్ల్యూ యంసి కమిషనర్ వెంకన్న, NHAI PD భరద్వాజ్, పోలీస్, ఆర్అండ్‌బీ, మున్సిపల్, ట్రాఫిక్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కాజీపేటలో కొత్త రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలి

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 20 (ప్రజా వీక్షణం న్యూస్)



కాజీపేట కేంద్రంగా కొత్త రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలని వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య కోరారు. గురువారం సికింద్రాబా ద్‌లోని దక్షిణ మధ్య రైల్వే కార్యాలయంలో జీఎంను కలిసి వినతిపత్రం అందజేశారు. కాజీపేట జంక్షన్ దక్షిణ మధ్య రైల్వేలో కీలక మైనదని, సరుకు రవాణా, రైల్వే ఆదాయంలో ఈ ప్రాంతానికి ప్రత్యేక ప్రాధా న్యత ఉందని ఎంపీ తెలి పారు. సికింద్రాబాద్ డివి జన్‌పై పెరుగుతున్న పరిపాలనా భారం దృష్ట్యా కాజీపేటను ప్రత్యేక డివి జన్‌గా ఏర్పాటు చేస్తే రైల్వే కార్యకలాపాలు మరింత సమర్థవంతంగా నిర్వహిం చవచ్చన్నారు. కాజీపేట డివిజన్ ఏర్పాటు వరంగల్ ప్రాంత ప్రజల చిరకాల డిమాండ్ అని, దీనిపై సానుకూలంగా పరిశీలించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని జీఎంను కోరారు. డివిజన్ ఏర్పాటు తో రైల్వే మౌలిక వసతు లు, ప్రయాణికుల సౌకర్యా లు, సరుకు రవాణా అభి వృద్ధి చెందుతాయని పేర్కొన్నారు.

ప్రజావీక్షణం
దినపత్రిక

# మాజీ ఎమ్మెల్యే ను సన్మానించిన కౌన్సిలర్..

దేవరకద్ర ఆగస్టు 20 ప్రజా వీక్షణం

మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, ఆయన సతీమణి మంజులను 11వ వార్డ్ కౌన్సిలర్ రాధా కొండలు, శాలువతో ఘనంగా సన్మానం చేశారు. కొండల్ జన్మదిన సందర్భంగా ఆయన కూడా మాజీ ఎమ్మెల్యే శలువతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# బాపట్లలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ వసతి గృహాలను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ వినోద్ కుమార్

బాపట్ల : ఆగష్టు 20 ( ప్రజా వీక్షణం )

బాపట్లలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ వసతి గృహాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.వసతి గృహాల్లో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడంతో పాటు, పరిశు భ్రత, భద్రత, భోజన నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారుల కు సూచించారు.తొలుత బాపట్ల తహసిల్దార్ కార్యాలయ రోడ్డులోని సమీకృత గిరిజన సంక్షేమ బాలికల వసతి గృహాన్ని కలెక్టర్ పరిశీలించారు. వసతి గృహ పరిసరాలను తనిఖీ చేసిన ఆయన కార్యాలయంలో సిబ్బంది, విద్యార్థుల హాజరు పుస్తకాలను పరిశీలి ంచారు. సిబ్బంది వివరాలు, వారు నిర్వహి స్తున్న విధులపై ఆరా తీశారు.బాలికల భద్రత దృష్ట్యా వసతి గృహం ముందుభాగంలో ప్రహరీ గోడ నిర్మించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.అనంతరం సంజయ్ గాంధీ కాలనీలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ కళాశాల బాలుర వసతి గృహాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. మూత్రశాలలు, మరుగుదొడ్లు, వంట శాల, భోజనశాలను పరిశీలిం చారు. భోజనశాలలో విద్యార్థులకు ఇబ్బంది లేకుండా తగినంత వెలుతురు ఉండేలా విద్యుత్ దీపాలు, ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించా రు.వసతి గృహ ఆవరణలో శిథిలావ స్థకు చేరి నిరుపయోగంగా ఉన్న పాత భవనాన్ని నేలమట్టం చేసేందుకు అనుమతులు కోరుతూ కార్యాలయానికి ఫైల్ సమర్పించాలని సూచించారు. వసతి గృహ ఆవరణలో ఇతరుల వాహ నాలను ఎందుకు నిలుపుతు న్నారనే విషయంపై వార్డెన్‌ను ప్రశ్నించి, ఈ వ్యవహారంలో తగిన చర్యలు తీసుకోవా లని ఆదేశిం చారు.విద్యార్థులు, సిబ్బం ది హాజరు పుస్తకాలను పరిశీలిం చిన కలెక్టర్.. మొత్తం విద్యార్థుల సంఖ్యకు, హాజరుకు మధ్య ఉన్న వ్యత్యాసంపై వార్డెన్‌ను వివరణ కోరారు. వసతి గృహ వార్డెన్ పనితీరు సంతృప్తికరంగా లేదని, విద్యార్థులకు భోజనం సక్రమం గా అందడం లేదని వచ్చిన నివేదికపై కూడా ఆయన ఆరా తీశారు .విద్యార్థు



లకు అవసరమైన ఆట వస్తువులు, వసతి గృహానికి అవసరమైన ఇతర సామగ్రి వివరాలను సేవా సేతు వెబ్‌సైట్‌లో పొందుపరిచిన అంశాల ఆధారంగా దాతలకు తెలియజేసి, వారం రోజుల్లోపు వాటిని సమకూర్చే లా చర్యలు తీసుకోవాలని గిరిజన సంక్షేమ శాఖ అధికారిని ఆదేశించారు. వసతి గృహ ఆవరణను పరిశుభ్రంగా ఉంచాలని, మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని, ఆవరణ లో అవసర మైన విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలని సూచిం చారు .వసతి గృహాల్లో విద్యార్థులకు నాణ్యమై న భోజనం, పరిశుభ్రమైన వాతావ రణం, మెరుగైన వసతులు అందేలా అధికారు లు నిరంతరం పర్యవేక్షిం చాలని కలెక్టర్ స్పష్టం చేశారు.కలెక్టర్ వెంట జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి అమర్ సుబ్బయ్య,బాపట్ల తహసీల్దార్ ఎస్ కె సలీమా,పురపాలక సంఘ డీఈ కృష్ణారెడ్డి,వసతి గృహాల వార్డెన్లు ప్రమోదిని, నాగేశ్వర రావు,ఇతర సిబ్బ ంది పాల్గొన్నారు.

# నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన పసుమర్తి రామలక్ష్మణ్

తాడేపల్లిగూడెం ప్రతినిధి ఆగస్టు 20 (ప్రజా వీక్షణం),

అమరావతి అసెంబ్లీ ప్రాంగణంలో తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌ను పశ్చిమగోదావరి జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు పసుమర్తి రామలక్ష్మణ్ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలో తెలుగు యువత కార్యక్రమాలు, యువతకు సంబంధించిన అంశాలు, పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసే అంశాలపై నారా లోకేష్‌తో పసుమర్తి రామలక్ష్మణ్ చర్చించారు. యువతను పెద్ద సంఖ్యలో పార్టీ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేస్తూ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని నారా లోకేష్ సూచించినట్లు పేర్కొన్నారు. నారా లోకేష్‌ను కలవడం పట్ల పసుమర్తి రామలక్ష్మణ్ సంతోషం వ్యక్తం చేశారు. పార్టీ నాయకత్వం సూచనల మేరకు జిల్లాలో తెలుగు యువతను మరింత చురుగ్గా ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని వివరించారు.




# మోసపోతున్నారా? ఇక ఆ భయం వద్దు! ద్వారకాతిరుమలలో అదిరిపోయే అస్త్రం సిద్ధం!

ద్వారకాతిరుమల:ఆగష్టు 20(ప్రజా వీక్షణం)

మార్కెట్లో రోజురోజుకు పెరుగుతున్న మోసాలు, అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు వినియోగదారులకు ఓ బలమైన ఆయుధం సిద్ధమైంది. అభ్యు దయ కన్స్యూమర్స్ ఫెడరేషన్ ద్వారకా తిరుమల మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక యూటీఎఫ్ భవనంలో నిర్వహి ంచిన వినియోగదా రుల అవగాహన సదస్సు స్థానికంగా విశేష స్పందనను తెచ్చుకుంది. మండల శాఖ కన్వీనర్ చంద్రరావు అధ్యక్షతన జరిగిన ఈ సదస్సుకు, అభ్యుదయ కన్స్యూమ ర్స్ ఫెడరేషన్ చైర్మన్ డాక్టర్ వంటిపల్లి విజయకృష్ణ ముఖ్య అతిథిగా విచ్చేసి వినియోగదారులకు కనువిప్పు కలిగిం చే కీలక విషయాలు వెల్లడించా రు.వ్యా పారులు లేదా సర్వీస్ ప్రొవైడర్లు మోసం చేస్తే చూస్తూ ఊరుకోవాల్సిన పనిలేదని, వినియోగదారుల రక్షణ చట్టం ద్వారా వారిని ఎలా ఎదిరించా లో డాక్టర్ విజయకృష్ణ స్పష్టంగా వివరించారు. ఏ వస్తువు కొన్నారనేది కాకుండా, మీ హక్కులు ఏంటో తెలుసుకోవడమే అసలైన గెలుపు అని, ప్రతి పౌరుడూ వినియోగ విద్యను అభ్య సించాలని ఆయన పిలుపునిచ్చా రు. వినియోగదారులు ఎదుర్కొనే సమస్యల ను వినియోగదారుల కమిషన్ల ను ఆశ్ర యించి సులువుగా ఎలా పరిష్కరిం చుకోవచ్చో ఈ సదస్సులో సమగ్రంగా చర్చించారు.మండలంలోని ప్రతి విని యోగదారుడికి ఈ చట్టంపై అవగా హన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్ర మాలు నిర్వహిస్తామని కన్వీనర్ చంద్ర రావు తెలిపారు. “ఇకపై వ్యాపారులు లేదా సంస్థల మోసాలకు ఎవరూ




బలవద్దు... చట్టం మన వెంటే ఉంది!” అనే బలమైన సందేశంతో సాగిన ఈ సదస్సులో పలువురు ప్రము ఖ వక్తలు ప్రసంగించి వివిధ సమస్య లపై చర్చించారు. కార్యక్రమంలో మం డలానికి చెందిన ఏసీఎఫ్ సభ్యులు, కార్యకర్తలు మరియు పలువురు ఔత్సా హికులు పెద్ద సంఖ్యలో పాల్గొని సద స్సును విజయవంతం చేశారు.

# సీపీఐ సీనియర్ నేత పూడి సుబ్బారావుకు ఘననివాళి

తాడేపల్లిగూడెం ప్రతినిధి ఆగస్టు 20 (ప్రజా వీక్షణం)

సీపీఐ సీనియర్ నాయకుడు పూడి సుబ్బారావు ప్రథమ వర్ధంతిని పురస్కరించుకుని యాగర్లపల్లిలోని ఆయన నివాసంలో గురువారం స్మారక కార్యక్రమాన్ని నిర్వహించారు. సీపీఐ పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా భీమారావు మాట్లాడుతూ సీపీఐ పట్ల పూడి సుబ్బారావుకు ఉన్న నిబద్ధత, అంకితభావం వెలకట్టలేనివని కొనియాడారు. పార్టీ సిద్ధాంతాలపై విశ్వాసంతో పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేశారని గుర్తుచేశారు. సీపీఐ ఉద్యమానికి ఆయన అందించిన సేవలు, పార్టీ పట్ల చూపిన నిబద్ధత కార్యకర్తలకు ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని ప్రశంసించారు. పూడి సుబ్బారావు ఆశయాలను కొనసాగిస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కమ్యూనిస్టు ఉద్యమాన్ని బలోపేతం చేయడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని వివరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ తాడేపల్లిగూడెం పట్టణ కార్యదర్శి మండల నాగేశ్వరరావు, పట్టణ సమితి సభ్యులు ఎన్. నాగలక్ష్మి, వడ్డాది మేరీ, పూడి సుబ్బారావు కుమారులు సత్యనారాయణ, వెంకట్రావు, శ్రీనివాస్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ జీతాలు వెంటనే విడుదల చేయాలి:

## సీఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. బాబురావు

బాపట్ల : ఆగష్టు 20 ( ప్రజా వీక్షణం )

బాపట్ల జిల్లా పరిధిలోని వివిధ గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న కార్మికు లు,ఎన్ ఎం ఆర్ లు మరియు గ్రీన్ అంబాసిడర్లు ఎదుర్కొంటున్న సమస్య లను తక్షణమే పరిష్కరించాలని డిమాం డ్ చేస్తూ ఏపీ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం బాపట్ల జిల్లా పంచాయతీ అధికారిని కలిసి సమగ్ర వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి, పంచాయతీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఎన్.బాబురావు మాట్లాడు



తూ.....జిల్లా వ్యాప్తంగా గ్రామ పంచాయతీ కార్మికులకు ఇచ్చే వేతనం నెలకు 4000 నుండి 12,000 మధ్య ఇస్తుంటారు,అది కూడా నెలల తరబడి వేతనాలు అందక పోవడంతో వారి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బం దుల్లో మునిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.ముఖ్యంగా కొల్లూరు ,చీరాల,వేటపాలెం తదితర మండ లాల్లోని పలు పంచాయతీలలో నెలల తరబడి పెండింగ్‌లో ఉన్న జీతాల బకాయిలను ఒకే విడతలో తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు .అలాగే కార్మికులకు చట్టబద్ధంగా అం దాల్సిన వారాంతపు సెలవులతో పాటు ఇతర చట్టబద్ధమైన సెలవులను పక్కా గా అమలు చేయాలని, సంవత్స రాల తరబడి పెండింగ్‌లో ఉన్న బట్టలు ,చెప్పులు,సబ్బులు మరియు రక్షణ పరికరాలను (Safety Gear) వెంటనే మంజూరు చేయాలని ఆయన కోరారు .సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం “సమాన పనికి సమాన వేతనం” వర్తింపజేస్తూ మున్సిపల్ కార్మికులతో సమానంగా వేతనాలు చెల్లించాలని, 2015 మరి యు 2023 హైకోర్టు ఉత్తర్వుల మేరకు టెండర్ల పేరుతో వేధింపులు నిలిపివేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ & వర్కర్స్ యూనియన్ (సీ ఐ టీ యు ) జిల్లా అధ్యక్ష, కార్యద ర్శులు చొప్పర శ్రీనివాసరావు,కొమ్మినేని శ్రీనివాసరావు,నాయకులు చెంచయ్య, వందనం,గట్టుపల్లి రాం ప్రసాద్,కే. జక్రయ్య, మరియు ఆంధ్రప్రదేశ్ వ్యవ సాయ కార్మిక సంఘం జిల్లా కార్య దర్శి టీ. కృష్ణ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

Printed & published owned by K.SRAVAN KUMAR. Printed Published RK PRINTING PRESS at 6-1-948 Boyawada Street Nalgonda.Pin : 508001. Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. RNI.NO.APTEL/2009/29433.(CELL ) 9866330400 prajaveekshanam@gmail.com

ప్రజావీక్షణం దినపత్రిక

GENERAL NEWS

21 శుక్రవారం ఆగస్టు 2026

www.prajaveekshanam.in


# ఎస్టీ హోదా సాధించే వరకు ఉద్యమం మాలీలకు ఎస్టీ హోదా కల్పించాలి.

## బీజేపీ, కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలి: మాలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లెండుగురే శ్యామ్‌రావు.

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఆగస్టు 20( ప్రజా వీక్షణం న్యూస్)

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా మాలీ కులస్థులకు ఎస్టీ హోదా కల్పించే విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని మాలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లెండుగురే శ్యామ్‌రావు డిమాండ్ చేశారు. మాలీ సమాజం ఐక్యతతో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి, ఎస్టీ హోదా సాధించే వరకు పోరాటం కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా శ్యామ్ రావు మాట్లాడుతూ.. గత ఎన్నికల సమయంలో బీజేపీ నాయకులు మాలీ కులస్థులకు ఎస్టీ హోదా కల్పిస్తామని హామీ ఇచ్చారని, అయితే ఎన్నికల అనంతరం ఈ అంశంపై పార్ల మెంట్‌లో గానీ, అసెంబ్లీలో గానీ తగిన స్థాయిలో ప్రస్తావించడం లేదని విమర్శించారు. ఎంపీ గడ్డం నగేష్, ఎమ్మెల్యే హరీష్‌బాబు సహా బీజేపీ ప్రజాప్రతినిధులు రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో మాలీల ఎస్టీ హోదా అంశాన్ని ప్రస్తావించి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ కూడా ఎన్నికల సమయంలో మాలీ సమాజానికి ఇచ్చిన హామీలను నిలబెట్టు కోవాలని అన్నారు. ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు మాలీల సామాజిక, ఆర్థిక, విద్యా పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని ఎస్టీ హోదా కోసం కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో మాలీ సమాజం జనాభా సుమారు నాలుగు నుంచి ఐదు లక్షల వరకు ఉన్నప్పటికీ సామాజికంగా, ఆర్థికంగా, విద్యా, ఉద్యోగ రంగాల్లో వెనుకబడి ఉందని శ్యామ్‌రావు పేర్కొన్నారు. మాలీ కులస్థులకు ఎస్టీ హోదా కల్పించడంతో ఇతర వర్గాలకు నష్టం కలగదని, తమ సామాజిక అభివృద్ధికి ఇది ఎంతో దోహదపడుతుందని తెలిపారు. మాలీ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి ఇటీవల మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన శ్యామ్‌రావు.. మాలీ సమాజం కూడా ఆర్థికంగా వెనుకబడి ఉన్నందున ప్రత్యేకంగా మాలీ కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని కోరారు. కార్పొరేషన్ ద్వారా విద్య, ఉపాధి, స్వయం ఉపాధి, ఆర్థిక అభివృద్ధికి ప్రోత్సాహం అందించాలని విజ్ఞప్తి చేశారు. మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలు, వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మాలీ సమాజంపై ఉందన్నారు. సమాజంలోని విద్యార్థులు, మేధావులు, రైతులు, కార్మికులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. భవిష్యత్ తరాలకు సామాజిక న్యాయం అందించేందుకు సంఘటితంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. ఎస్టీ హోదా సాధించే వరకు ఉద్యమం మాలీ సమాజానికి ఎస్టీ హోదా సాధించే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని శ్యామ్‌రావు ప్రకటించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ప్రజా స్వామ్య పద్ధతిలో ఒత్తిడి తీసుకొచ్చి తమ డిమాండ్లను సాధించుకుంటామని తెలిపారు. మాలీ సమాజం అంతా ఐక్యంగా ఉండి ఉద్యమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మాలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వసంతరావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నారాయణ, జిల్లా అధ్యక్షుడు వాసు, జిల్లా ఉపాధ్యక్షుడు గోపాల్, వాంకిడి మండల గౌరవ అధ్యక్షుడు గౌరయ్య, మండల అధ్యక్షుడు బాబూరావు, మండల ప్రధాన కార్యదర్శి జ్యోతిభా, మండల ఉపాధ్యక్షుడు దివాకర్, బాబూరావు తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు సముచిత స్థానం కల్పించుట శుభపరిణామం

## బీసీ సంక్షేమ సంఘం బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి - బాపట్ల రవికుమార్

బాపట్ల : ఆగష్టు 20 ( ప్రజా వీక్షణం )

బీసీలకు సముచిత స్థానం ఇస్తానన్న కూటమి ప్రభుత్వం హామిని నిలబెట్టుకునే విధంగా నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాపట్ల రవికుమార్ పేర్కొన్నారు.ఇటీవల రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 శాతం సీట్లు కేటాయింపుపై రాష్ట్ర క్యాబినెట్ లో నిర్ణయం తీసుకోవడం శుభపరిణామమన్నారు. బాపట్ల రైల్వే స్టేషన్ సమీపంలోని జాతీయ జెండా సృష్టికర్త పింగళి వెంకయ్య విగ్రహం వద్ద గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ స్వతంత్రం వచ్చిన 80 సంవత్సరాలకు బీసీలకు సముచిత స్థానం కల్పించే దిశగా అడుగులు వేయటం శుభ పరిణామం అన్నారు.స్థానిక ఎన్నికలలో రిజర్వేషన్ కేటాయింపే కాకుండా పార్లమెంట్ లోనూ చట్టం చేసే విధంగా కూటమి ప్రభుత్వం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. రానున్న పార్లమెంటు సమావేశంలో ఈ రిజర్వేషన్ అంశాన్ని చట్టంగా రూపొందించడానికి పూర్తి సహాయ సహకారాలు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,జాతీయ అధ్యక్షుడు నారా లోకేష్ బాధ్యతగా కృషి చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు మద్దిబోయిన తాతయ్య, జిల్లా కార్యదర్శి మారం రవికుమార్,పట్టణ యువజన ప్రధాన కార్యదర్శి కంకణాల రాంబాబు, నాయకులు సాంబయ్య, రాంబాబు,యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.



# వికసిత్ భారత్ యువ రాజకీయ నేతల డైలాగ్ (వీబీపుల్డ్) 2047 -- విజయవాడ వేదికగా సన్నాహాలు!

విజయవాడ ఆగష్టు 20(ప్రజా వీక్షణం)




ఎన్టీఆర్ జిల్లాలోని విజయవాడ లో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు సునీల్ రెడ్డి విలేకరులతో మాట్లాడారు. ఆగస్టు 22, 23 తేదీల్లో విజయవాడ వేదికగా ప్రతిష్టాత్మకంగా జరగనున్న "వికసిత్ భారత్ యువ రాజకీయ నేతల డైలాగ్ (వీబీపుల్డ్) 2047" కార్యక్రమ వివరాలను ఆయన వెల్లడించారు.2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్య సాధనలో భాగంగా, బలమైన ఆంధ్రప్రదేశ్‌ను నిర్మించడంలో యువ రాజకీయ నాయకులను ప్రేరేపించడం మరియు క్రియాశీలకంగా నిమగ్నం చేయడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని ఆయన తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 28 జిల్లాల నుంచి వివిధ రంగాలలో ప్రతిభావంతులు మరియు విజయవంతమైన 500 మందికి పైగా యువ ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరుకానున్నారు. ఈ వేడుకకు పార్టీ రాష్ట్ర, జాతీయ స్థాయి అగ్రనేతలు, శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులు పెద్ద ఎత్తున హాజరుకానున్నారు.ఈ విలేకరుల సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పైడికొండల సింధు, ప్రధాన కార్యదర్శులు నాగోతు హరి, అజేష్ యాదవ్, కార్యదర్శి శ్రీ నవ్య వర్మ, పాలసీ ఽ రీసెర్చ్, సామాజిక మాధ్యమం, లీగల్ సెల్ బాధ్యులు తేజస్విని, వంశీ రవి నాయుడు, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు గొటిక శివకృష్ణరెడ్డి, కృష్ణా జిల్లా ఇంచార్జి రవ్వా హరీష్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నట్లు నాయకులు తెలిపారు.

# 11వ వార్డు కౌన్సిలర్ ను సన్మానించిన మూడ మాజీ డైరెక్టర్ కర్ణం రాజు..

దేవరకద్ర ఆగస్టు 20 ప్రజా వీక్షణం

దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలోని 11వ వార్డు కౌన్సిలర్ రాధా కొండలు ను గురువారం ఆయన జన్మదిన సందర్భంగా జిల్లా మూడ మాజీ డైరెక్టర్ కర్ణం రాజు, శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎస్సీ, ఎస్టీల హక్కుల పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు







## అట్రాసిటీ కేసులపై ప్రత్యేక దృష్టి.. సమస్యల పరిష్కారానికి క్షేత్రస్థాయిలో చర్యలు

## రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 20 (ప్రజా వీక్షణం న్యూస్)

ఎస్సీ, ఎస్టీల భూ సమస్య లు, ఆర్ఓఆర్, అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అధికారు లను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళిక నిధుల ను ఆయా వర్గాల సంక్షే మం, అభివృద్ధికే వినియో గించాలని, నిధులను పక్క దారి మళ్లిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.వరంగల్ జిల్లా కలెక్టరేట్‌లో గురువారం కలెక్టర్ డాక్టర్ సత్య శారద, సీపీ శ్వేత, డీసీపీ అంకిత్ కుమార్, ఐటీడీఏ పీవో లెనిన్ వాత్స ల్ టోప్పో, అదనపు కలెక్ట ర్లు, ఇతర అధికారులతో కమిషన్ చైర్మన్ సమీక్ష నిర్వహించారు. భూ సమ స్యలు, రోస్టర్ రిజర్వేషన్లు, ఉద్యోగుల పదోన్నతులు, ఉప ప్రణాళిక నిధులు, సంక్షేమ పథకాల అమలు, అట్రాసిటీ కేసుల పురోగతి పై సమీక్షించారు. ఎస్సీ, ఎస్టీలకు రాజ్యాంగం కల్పిం చిన హక్కులు, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలని బక్కి వెంకట య్య సూచించారు. ప్రజల సమస్యలను కార్యాలయా లకే పరిమితం చేయకుండా క్షేత్రస్థాయిలో పర్యటించి పరిష్కరించాలన్నారు. అట్రాసిటీ కేసుల్లోదర్యాప్తు, బాధితులకు పరిహారం అందించడంలో జాప్యం చేయరాదని ఆదేశించారు.ప్రభుత్వ ఉద్యోగుల నియా మకాలు, పదోన్నతుల్లో రోస్టర్ రిజర్వేషన్‌ను ఖచ్చి తంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. హత్య, అత్యాచారం వంటి ఘటనల్లో బాధిత కుటుంబాలకు పరిహారంతో పాటు అవ సరమైన పునరావాసం, ఉపాధి, గృహ వసతి కల్పించేలా చర్యలు తీసు కోవాలన్నారు. ప్రతి నెల గ్రామస్థాయిలో సివిల్ రైట్స్ డేను సమర్థవంతంగా నిర్వహించి ఎస్సీ, ఎస్టీల హక్కులు, చట్టపరమైన రక్షణలపై అవగాహన కల్పించాలని సూచించా రు. సంక్షేమ పథకాల అమ లును నిరంతరం పర్యవేక్షిం చి అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రయోజనాలు అందేలా



చూడాలన్నారు. కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లా డుతూ సివిల్ రైట్స్ డే సందర్భంగా అధికారులు తప్పనిసరిగా పాల్గొని ప్రజలకు చట్టాలపై అవగా హన కల్పిస్తారని తెలిపా రు. సీపీ శ్వేత మాట్లాడు తూ ఎస్సీ, ఎస్టీలపై జరిగే అఘాయిత్యాల కేసుల్లో చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నా రు. అనంతరం కమిషన్ చైర్మన్ ప్రజల నుంచి గ్రీవెన్స్‌లను స్వీకరించారు. కార్యక్రమంలో కమిషన్ సభ్యులు, జిల్లా అధికారు లు, తహశీల్దార్లు, ఎంపీడీ వోలు, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఆలయంలో కొనసాగుతున్న అఖండ భజన..

దేవరకద్ర. ఆగస్టు 20ప్రజా విక్షణం

దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో ఉన్న శ్రీ ఈశ్వర వీరప్పయ్య స్వామి ఆలయంలో శ్రావణమాసం ప్రారంభం సందర్భంగా అఖండ దీపారాధన, మరియు భజన కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రావణమాసంలో ప్రతి సంవత్సరం స్వామివారి ఆలయంలో 41 రోజులపాటు అఖండ దీపారాధన పెట్టడం అనావాతిగా వస్తున్నది అని అర్చకులు తెలిపారు. దీపారాధన భజన కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. దీనిలో భాగంగానే శ్రావణమాసం 8వ రోజు గురువారం రాత్రి ఆలయంలో శ్రీ ఈశ్వర వీరప్పయ్య స్వామికి ప్రత్యేక పూజలు అభిషేకాలు అలంకరణ వంటి పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించి . ఆలయంలో అఖండ దీపారాధన వెలిగించరు.భజన కార్యక్రమాన్ని నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ దేవస్థానం ఈవో శివానంద చారి, అర్చకులు నాగరాజు, నాగభూషణ్ , భజన బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



GENERAL NEWS

21 శుక్రవారం ఆగస్టు 2026 10 www.prajaveekshanam.in

ప్రజావీక్షణం దినపత్రిక

## విశాఖలో విషాదం:... హోంవర్క్ చేయలేదని చెంప పై కొట్టి భయపెట్టడంతో కుప్పకూలిన ఆరేళ్ల బాలుడు మృతి

విశాఖపట్నం:ఆగస్టు 20(ప్రజా వీక్షణం)

విశాఖపట్నంలోని 'లిటిల్ గార్డెన్ స్కూల్'లో ఎల్‌కేజీ చదువుతున్న ఆరేళ్ల బాలుడు ప్రణయ్ తేజ్ పాఠశాలలోనే ప్రాణాలు కోల్పోయాడు. ఘటన వివరాలు ప్రకారం జరిగింది ఏమిటంటే: ప్రణయ్ తేజ్ హోంవర్క్ చేయలేదన్న కోపంతో స్కూల్ టీచర్ ఆ చిన్న బాబుని కాలర్ లాగి చెంప పై గట్టిగ కొట్టి తిట్టేసరికి ఆ పసివాడు తీవ్ర భయాందోళనకు గురై గుక్కపట్టి ఏడ్చాడు. ఆ భయంతోనే ఒక్కసారిగా కుప్పకూలిపోయి ఆ టీచర్ మీదే పడిపోయాడు. ఆ బాలుడిని వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లగా, అప్పటికే బాలుడు మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. తల్లిదండ్రుల ఆందోళన: పాఠశాలలో ఏం జరిగిందో తెలుసుకోవడానికి సీసీటీవీ ఫుటేజ్ పరిశీలించగా అసలు విషయం బయటపడింది. టీచర్ కొట్టడం వల్లే తమ బిడ్డ భయంతో చనిపోయాడని ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. ప్రణయ్ తేజ్ తల్లిదండ్రులు, బంధువులు స్కూల్ ఎదుట ఆందోళనకు దిగారు. బాధ్యులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు



## మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బేస్‌లైన్ అసెస్‌మెంట్, ఆధునిక సాంకేతికత ఆధారిత బోధన, విద్యా కాంప్లెక్స్ ల సమావేశం...మండల విద్యాశాఖాధికారి వాసాల ప్రభాకర్.

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఆగస్టు 20 (ప్రజా వీక్షణం న్యూస్)

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (ఓల్డ్ )పాఠశాలలో బట్టుపల్లి, రాస్పల్లి, జి ఏ ఎస్ (ఓల్డ్) కాంప్లెక్స్ ల సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో విద్యార్థుల అభ్యసన స్థాయిలు, ఎఫ్ ఎల్ ఎన్ బేస్‌లైన్ అసెస్‌మెంట్, ఆధునిక సాంకేతికత ఆధారిత బోధన, విద్యా కార్యక్రమాల్లో ఉపాధ్యాయుల భాగస్వామ్యం, పాఠశాలల పర్యవేక్షణ తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఈ సమావేశానికి మండల విద్యాశాఖాధికారి వాసాల ప్రభాకర్, ఎ ఎమ్ ఓ యు . శ్రీనివాస్, డి ఎస్ ఓ కె . మధుకర్, సి ఎమ్ ఓ కె శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సి ఎమ్ ఓ కె శ్రీనివాస్ ప్రసాదు కార్యక్రమం ప్రాధాన్యత, దాని అమలు తీరుతో పాటు ఎస్ ఎచ్ వి ఆర్ లో ఉపాధ్యాయులు పాల్గొనాల్సిన విధానం గురించి వివరించారు. డి ఎస్ ఓ కె. మధుకర్ ఏ ఐ ఆధారిత ఎ ఎక్స్ ఎల్ బోధనా విధానం గురించి వివరించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని తరగతి గది బోధనలో సమర్థవంతంగా వినియోగిస్తూ విద్యార్థుల అభ్యసనాన్ని మరింత ఆసక్తికరంగా, ప్రభావవంతంగా మార్చాలని సూచించారు. ఎ ఎమ్ ఓ శ్రీనివాస్ ప్యానెల్ విస్ట్ టీమ్ ఇంస్ట్రక్షన్ పై ప్రత్యేకంగా చర్చించారు. పాఠశాలల పర్యవేక్షణ సమయంలో పాటించాల్సిన విధానాలు, అవసరమైన రికార్డుల నిర్వహణ, పాఠశాల స్థాయి విద్యా కార్యక్రమాల అమలు, సందర్శన సమయంలో ఉపాధ్యాయులు సిద్ధంగా ఉండాల్సిన అంశాలపై మార్గదర్శకాలు అందించారు.ప్రతి విద్యార్థి నేర్చుకోవాలి, ఏ విద్యార్థి కూడా వెనుకబడకూడదు"అనే లక్ష్యంతో సమన్వయంతో పనిచేసి పాఠశాలల విద్యా ప్రమాణాలను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని కాగజ్ నగర్ మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్ సమావేశంలో పిలుపునిచ్చారు.సమావేశంలో జి ఎచ్ ఎస్ (ఓల్డ్), కాగజ్ నగర్ ఎచ్ ఎమ్ జె. దేవాజీ, రాస్పల్లి కాంప్లెక్స్ ఎచ్ ఎమ్ సి ఎచ్.సత్యనారాయణ, బట్టుపల్లి కాంప్లెక్స్ ఎచ్ ఎమ్ అనురాధ బాయి పాల్గొన్నారు. అలాగే రిసోర్స్ పర్సన్స్ గా జ్ఞానేశ్వర్ గారు, శివరాం గారు పాల్గొని సంబంధిత అంశాలపై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు.




## సిక్కు వ్యతిరేక అల్లర్ల నిందితుడు జైలులోనే సజ్జన్ కుమార్ మృతి

న్యూఢిల్లీ,ఆగస్ట్20( ప్రజా విక్షణం )

: మాజీ ప్రధాని ఇందిరా గాంధీ హత్యానంతరం జరిగిన సిక్కు వ్యతిరేక అల్లర్ల కేసులో యావజ్జీవ కారాగార శిక్ష అనుభవిస్తున్న కాంగ్రెస్ మాజీ ఎంపీ సజ్జన్ కుమార్ (80) కన్నుమూశారు. ఢిల్లీలోని తీహార్ జైల్‌లో ఉన్న ఆయనను గురువారం సఫ్దర్‌జంగ్ ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే ఆయన మరణించినట్టు వైద్యులు తెలిపారు. సజ్జన్ మృతికి గల కారణాలు ఆసుపత్రి వర్గాలు ఇంకా వెల్లడించాల్సి ఉంది. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 1984లో సిక్కు మతస్తులైన తన బాడీ గార్డుల చేతిలో హత్యకు గురైన విషయం తెలిసిందే. ఆ తరువాత ఢిల్లీ సహా ఉత్తరాదిన పలు ప్రాంతాల్లో సిక్కులపై భారీ స్థాయిలో మూక దాడులు జరిగాయి. ఇందుకు సంబంధించి కొన్ని కేసుల్లో సజ్జన్ కుమార్ దోషిగా తేలారు. ఈ దాడుల్లో సిక్కుల వ్యాపారాలు, నివాససముదాయాలపై దాడులు జరిగాయి. అనేక మంది కన్నుమూశారు. అధికారిక గణాంకాల ప్రకారం, నాటి దాడుల్లో 3 వేల పైచిలుకు మంది కన్నుమూశారు. పలామ్ కాలనీ ఏరియాలో జరిగిన ఐదుగురి హత్య ఉదంతంలో ఢిల్లీ హైకోర్టు సజ్జన్ కుమార్‌ను 2018లో దోషిగా తేల్చింది. యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. ఆ తరువాత ఢిల్లీ సారస్వత్ నగర్‌లో ఇద్దరు సిక్కుల హత్య కేసులో ఢిల్లీ హైకోర్టు 2025లో యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. అయితే, ఢిల్లీలోని జనక్‌పురి, వికాస్‌పురి ప్రాంతాల్లో జరిగిన హింసాత్మక ఘటనల కేసులో మాత్రం సజ్జన్ పాత్రను నిరూపించే ఆధారాలు లేకపోవడంతో కోర్టులో విముక్తి లభించింది. జాట్ వర్గం కీలక నేత సజ్జన్ కుమార్ 1980ల్లో ఢిల్లీ రాజకీయాల్లో కీలక పాత్ర పోషించారు. 1977లో స్థానిక కౌన్సిలర్‌గా కెరీర్ ప్రారంభించిన ఆయన ఆ తరువాత ఔటర్ ఢిల్లీ నియోజకర్గం నుంచి మూడు సార్లు ఎంపీగా గెలిచారు.

## ప్రమాదకర విద్యుత్ స్తంభాల మార్పిడికి చర్యలు..

### వార్డుల్లో చైర్‌పర్సన్ ఆకాష్, వైస్ చైర్‌పర్సన్ అహ్మద్ పర్యటన..

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఆగస్టు 20 (ప్రజా వీక్షణం న్యూస్)

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఆసిఫాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 7వ, 20వ వార్డులలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకాష్, వైస్ చైర్‌పర్సన్ ఎండి అహ్మద్‌లు గురువారం ప్రత్యేకంగా పర్యటించారు. విద్యుత్ శాఖ ఏఈ లక్ష్మీరాజం, నాయకులతో కలిసి వార్డులలోని పలు వీధుల్లో విస్తృతంగా విజిట్ చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు ప్రమాదకరంగా మారిన పాత విద్యుత్ స్తంభాలను (పవర్ పోల్స్) వారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డులలోని ప్రజల భద్రతే తమకు మొదటి ప్రాధాన్యత అని పేర్కొన్నారు. ప్రమాదకర స్థితిలో ఉన్న విద్యుత్ స్తంభాల వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా, త్వరలోనే వాటిని తొలగించి నూతన విద్యుత్ పోల్స్ అమర్చాలని అధికారులకు సూచించారు. విద్యుత్ సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని వార్డు ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఎత్తేశాం, సమద్, వార్డు ప్రజలు పాల్గొన్నారు.



## 32.20 క్వింటాళ్ల రాయితీ బియ్యం పట్టివేత ...వాహనం సీజ్

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఆగస్టు 20 (ప్రజా వీక్షణం న్యూస్)

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) విశ్వసనీయ సమాచారం ప్రకారం వజీద్ అలీ జిల్లా పౌరసరఫరాల అధికారి, రాజ్ కుమార్ డిటి ఎన్ఫోర్స్మెంట్ మరియు గిర్దవర్ సిర్పూర్టి సంయుక్తంగా తనిఖీలు నిర్వహించగా సిర్పూర్ టి చుట్టుపక్కల గ్రామాల కార్డుదారుల నుండి కొనుగోలు చేసిన 63 బస్తాలు సుమారు 32.20క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని మహేంద్ర పిక్ అప్ ౧+20౹ 2185 వాహనం ద్వారా అక్రమంగా మహారాష్ట్రకు తరలించుటకు ప్రయత్నిస్తుండగా సిర్పూర్(టీ )వద్ద పట్టుకోవడం జరిగింది.ప్రాథమిక వివరాల ప్రకారం నిందితుడు సిర్పూర్ (టి)కు చెందిన సురేష్ టెకాదర్ అని తెలిసినది.ప్రభుత్వం ద్వారా ఉచితంగా అందించబడుతున్న పిడిఎస్ బియ్యాన్ని దుర్వినియోగం చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.



## పెద్దపులి సంచారం.. హుడ్కిలి అటవీ ప్రాంతంలో హైఅలర్ట్....

### సందర్శకులకు అటవీశాఖ హెచ్చరిక బోర్డు.. నిరంతరం కాపలా చర్యలు...

సిర్పూర్ కాగజ్ నగర్ ప్రతినిధి: ఆగస్టు 20 (ప్రజా వీ క్షణం న్యూస్)

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా, సిర్పూర్ రేంజ్ పరిధిలోని హుడ్కిలి అటవీ ప్రాంతంలో పెద్దపులి సంచారం నేపథ్యంలో అటవీశాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. అటవీ ప్రాంతాన్ని సందర్శించే వారి సంఖ్య పెరుగుతుండటంతో ప్రమాదాన్ని నివారించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. సందర్శకులు అప్రమత్తంగా ఉండాలని పలుమార్లు హెచ్చరించినప్పటికీ కొందరు పట్టించుకోకపోవడంతో హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేసి, నిరంతరం ఒకరు కాపలా ఉండేలా చర్యలు తీసుకున్నారు.ఇదిలా ఉండగా, చీలపల్లి గ్రామానికి చెందిన గొడ్ల మల్లు బర్రె దూడ ఇటుకలపహాడ్ అటవీ ప్రాంతానికి మేతకు వెళ్లగా బుధవారం పెద్దపులి దాడిలో మృతి చెందింది. సమాచారం అందుకున్న అటవీశాఖ అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని పంచనామా నిర్వహించారు. అనంతరం బాధిత రైతుకు నష్టపరిహారం అందించేలా ఉన్నతాధికారులకు నివేదికతో పాటు సిఫార్సు చేశారు.పెద్దపులి సంచారం కొనసాగుతున్న నేపథ్యంలో అటవీ ప్రాంతాల్లోకి ప్రజలు, సందర్శకులు వెళ్లకుండా అప్రమత్తంగా ఉండాలని అటవీశాఖ అధికారులు సూచిస్తున్నారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ అధికారులు చేపడుతున్న పర్యవేక్షణ చర్యలు మరింత కట్టుదిట్టం చేశారు.



## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు.. నివాళులర్పించిన డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క..

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఆగస్టు 20 (ప్రజా వీక్షణం న్యూస్)

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా భారత మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకొని ఆసిఫాబాద్ పట్టణంలోని రాజీవ్ నగర్‌లో డీసీసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ విగ్రహానికి కుమురం భీమ్ ఆసిఫాబాద్ డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆత్రం సుగుణక్క మాట్లాడుతూ.. రాజీవ్ గాంధీ దేశాన్ని ఆధునిక సాంకేతికత వైపు నడిపించిన దార్శనిక నాయకుడని అన్నారు.గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతానికి రాజీవ్ గాంధీ చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. దేశంలో కంప్యూటర్, టెలికమ్యూనికేషన్ రంగాల అభివృద్ధికి ఆయన వేసిన పునాదులే నేడు భారతదేశాన్ని ప్రపంచంలో సాంకేతికంగా ముందంజలో నిలిపేందుకు దోహదపడ్డాయని అన్నారు.అనంతరం డీసీసీ కార్యాలయంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎమ్ సి చైర్మెన్ ఇరుకుల మంగ, ఎ ఎమ్ సి డైరెక్టర్లు మారుతి పటేల్, బాబాపూర్ సర్పంచ్ రాజన్న ,డీసీసీ ఉపాధ్యక్షులు తరిఖ్,భీమ్ రావ్,శంకర్ సార్, పట్టణ అధ్యక్షులు కాశీఫ్ హష్మీ, సీనియర్ నాయకులు అసద్, చిట్ల నారాయణ, కషాన్న , షేక్ కాలిమ్ ,కస్తూరి నిఖిల్, యూత్ నాయకులు ఎజాజ్ అహ్మద్, బాలు ,అబ్బు, భాను, ఇగురపు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## నోరు పారేసుకోవద్దు.. ఆరోపణల్లో ఎటువంటి వాస్తవం లేదు!

### మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజుపై తీవ్రంగా మండిపడ్డ టీడీపీ నాయకులు

### స్థానిక గిరిజనుల భూసేకరణ ప్రక్రియలో ఎలాంటి అక్రమాలు జరగలేదని స్పష్టీకరణ.

### కూటమి ప్రభుత్వంపై నిరాధార ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరిక.

కుక్కునూరు:ఆగష్టు 20(ప్రజా వీక్షణం)

ఏలూరు జిల్లా కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో గిరిజనులకు చేపట్టిన పోలవరం భూసేకరణ ప్రక్రియలో స్థానిక టీడీపీ నాయకులు అక్రమాలకు పాల్పడ్డారంటూ పోలవరం మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు చేసిన వ్యాఖ్యలను ఆ రెండు మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కుక్కునూరు, వేలేరుపాడు మండలాల అధ్యక్షులు ములిశెట్టి నాగేశ్వరరావు, అమరవరపు అశోక్ మాట్లాడారు. గిరిజనులకు భూమికి భూమి ఇవ్వడానికి చేపట్టిన భూసేకరణలో ఎటువంటి అవినీతి చోటు చేసుకోలేదని స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్టు 41.15 కాంటూరు పరిధిలో ముంపునకు గురవుతున్న గ్రామాల నిర్వాసితులకు క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయిలో పరిహారం అందించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందని తెలిపారు. గడచిన ప్రభుత్వ హయాంలో ఈ రెండు మండలాల్లో సంభవించిన వరదలకు సర్వం కోల్పోయిన బాధితులను కనీసం పట్టించుకోలేదని, కనీసం నిత్యావసరాలు కూడా ఇవ్వలేదని వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.పోలవరం పునరావాస పనులు వేగవంతంగా జరుగుతున్న తరుణంలో,పోలవరం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు కావాలనే దురుద్దేశంతో కూటమి ప్రభుత్వంపై, స్థానిక నాయకులపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. గతంలో తెల్లం బాలరాజు ఎమ్మెల్యేగా పనిచేసిన సమయంలోనే కోట్లాది రూపాయల అక్రమాలు జరిగాయని, అందుకు నిలువెత్తు సాక్ష్యాధారాలు ఉన్నాయని ఘాటుగా బదులిచ్చారు. అనవసరంగా లేనిపోని ఆరోపణలు చేస్తూ నోరు పారేసుకుంటే సహించేది లేదని, ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో పిచ్చుక రాజు, బొల్లు కృష్ణార్జునరావు, పులి శ్రీనివాస్, రమణ రాజు, ఉదయ్, సరిహద్దు సత్యనారాయణ, నరేంద్ర రాజు, భాస్కరరావు, కోటి తదితర కూటమి నేతలు పాల్గొన్నారు.



ప్రజావీక్షణం దినపత్రిక
GENERAL NEWS
21 శుక్రవారం ఆగస్టు 2026
www.prajaveekshanam.in

## పేరు ఎమో పెద్ద ఊరేమో దిబ్బ.. ప్రసవం చేయరా రేఫర్ చేయడ మేనా ..

మంచిర్యాల జిల్లా ఆగస్టు 20 (ప్రజా వీక్షణం న్యూస్)



మంచిర్యాల జిల్లా తాండూరు గ్రామానికి చెందిన సంగర్తి సంధ్య (27)కు పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి కాన్పు చేయడం కష్టమని, మంచిర్యాల ఎంసీహెచ్‌కు వెళ్లాలని సూచించారు. ఇంత పెద్ద ఆసుపత్రిలో కాన్పు చేయక పోవడంతో తల్లిదండ్రులు ఆస్పత్రికి వచ్చినవారు విచారణ వ్యక్తం చేశారు.సంధ్యను బెల్లంపల్లి 108 అంబులెన్స్‌లో తరలిస్తుండగా మంద మర్రి సమీపంలో మార్గమధ్యలో పురిటి నొప్పులు అధికమవడంతో 108 సిబ్బంది ఈఎంటి రాకేష్ వాహనాన్ని పక్కకు నిలిపి,వైద్యుల సూచనలతో ప్రసవం చేయగా సంధ్య పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది.తల్లి, బిడ్డ క్షేమంగా ఉండడంతో మంచిర్యాల మాతా శిశు ఆసుపత్రికి తరలించారు.పైలెట్ పూర్ణచందర్ ను సిబ్బందిని ప్రజల అభినందించారు. పేరుకే పెద్ద ఊరు దిబ్బలా ఉందని బెల్లంపల్లి ప్రజలు కామెంట్లు చేస్తున్నారు. డ్యూటీలో ఉన్న వైద్య సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## కాజిపల్లిలో స్మశాన వాటిక అభివృద్ధికి చర్యలు

కుత్బుల్లాపూర్, ఆగస్టు 20 (ప్రజా వీక్షణం)

దుండిగల్ సర్కిల్ పరిధిలోని మల్లంపేట (శంభీపూర్), మహేశ్వరం తదితర ప్రాంతాల ప్రజలకు ఉపయోగకరంగా ఉన్న కాజిపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలోని స్మశాన వాటికను అన్ని వసతులతో అభివృద్ధి చేయనున్నట్లు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ తెలిపారు.గడ్డపోతారం మున్సిపాలిటీ కాజిపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 181లో ఐదు ఎకరాల విస్తీర్ణంలో ఉన్న స్మశాన వాటికను గురువారం ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్, స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డితో కలిసి సందర్శించారు. స్మశాన వాటికను అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని కోరుతూ మహేశ్వరం ప్రాంతవాసులు ఇటీవల ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలను కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సమస్యపై స్పందించిన వారు స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డితో కలిసి స్మశాన వాటికను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. సమీప ప్రాంతాల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్న ఈ వైకుంఠధామాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు. స్మశాన వాటిక చుట్టూ కంచె ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, గడ్డపోతారం ఉప కమిషనర్, వార్డు సభ్యులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## స్టేట్ బ్యాంకు నకిలీ రుణాల కుంభకోణం:... ప్రధాన నిందితుడు అరెస్ట్!

గణపవరం ఆగష్టు 20(ప్రజా వీక్షణం)



రాజమహేంద్రవరం ప్రాంతీయ సీఐడీ కార్యాలయం విడుదల చేసిన ప్రెస్ నోట్ ప్రకారం.. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా గణపవరం బ్రాంచ్‌లో వెలుగుచూసిన సంచలనాత్మక నకిలీ వ్యవసాయ రుణాల కుంభకోణానికి సంబంధించి దర్యాప్తు వేగవంతమైంది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న తూము కేశవ శ్రీనివాస్‌ను సీఐడీ అధికారులు అరెస్ట్ చేసి, రాజమహేంద్రవరం ఏసీబీ కోర్టులో ప్రవేశపెట్టారు.అరెస్ట్ అయిన ప్రధాన నిందితుడు తూము కేశవ శ్రీనివాస్ (వయసు 46 సంవత్సరాలు, తండ్రి గోపాలరావు) పశ్చిమ గోదావరి జిల్లా తణుకు మండలం పైడిపర్రు గ్రామ నివాసిగా సీఐడీ అధికారులు గుర్తించారు. ఎస్బీఐ గణపవరం శాఖలో నకిలీ పత్రాలు సృష్టించి, భారీ ఎత్తున వ్యవసాయ రుణాలు కాజేసిన ఈ కుంభకోణంలో ఈయనదే ప్రధాన పాత్ర ఉన్నట్లు తేల్చారు.నిందితుడిని రాజమహేంద్రవరం ఏసీబీ కోర్టులో హాజరుపరచగా, కేసు తీవ్రతను పరిగణనలోకి తీసుకున్న ఏసీబీ కోర్టు న్యాయమూర్తి రిమాండ్‌కు ఆదేశాలు జారీ చేశారు. న్యాయమూర్తి ఆదేశాల మేరకు సీఐడీ అధికారులు నిందితుడిని రాజమహేంద్రవరం కేంద్ర కారాగారానికి తరలించారు. ఈ కుంభకోణంలో ఇంకా ఎవరెవరి ప్రమేయం ఉందనే కోణంలో సీఐడీ అధికారులు తమ దర్యాప్తును మరింత ముమ్మరం చేశారు.

## వెటర్నరీ ఆసుపత్రికి కొత్త భవనం మంజూరు చేయండి..

దేవరకద్ర ఆగస్టు 20 ప్రజావి క్షణం

దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రానికి కొత్తగా వెటర్నరీ ఆసుపత్రి భవనాన్ని మంజూరు చేయాలని టి జి ఎస్ జి డి సి చైర్ పర్సన్ సరితను, గురువారము కురువ సంఘం నాయకులు కోరారు. ఈ సందర్భంగా ఆమెను గద్వాలలోని ఆమె నివాస గృహంలో శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురుమ సంఘం ఉపాధ్యక్షులు. కేవి . రాజు, నూతన మున్సిపాలిటీ దేవరకద్ర, కురువ యువసేన అధ్యక్షులు. గుంతపల్లి అంజి, పులివీరేష్ , నిరంజన్, శివ, నాగరాజు, శివరామ్, యాదయ్య సెటర్ శివ, రాములు, బాలి, చెందు, నాగరాజు, ఉషనప్ప, మల్లేష్, స్వామి, రాము,తదితరులు, పెద్ద సంఖ్యలో యువత పాల్గొని ఈ సందర్భంగా, సరిత ని, నూతన మున్సిపాలిటీ దేవరకద్ర లోని ,వెటర్నరీ హాస్పిటల్. కొత్త భవనము. కావాలని ఆదే విధంగా మెరుగయిన చికిత్స కోసం. కొన్ని సదుపాయాలు కావాలని. పాడి పరిశ్రమలో ఏవైనా సబ్సిడీ లోన్స్. ఉన్నా అందించాలని సరిత ను కోరడం జరిగింది. అనే విధాల సహాయ సహకారాలు అందిస్తామని ఆమె వారికి తెలిపారు.



## బే ఆఫ్ బాపట్ల వెబ్‌సైట్ రూపకర్త విన్నకోట చాందిని శ్రీ ని ఘనంగా సత్కరించిన కాపు సేవా సంఘం

బాపట్ల : ఆగష్టు 20 ( ప్రజా వీక్షణం )

బాపట్ల పట్టణంలోని అన్నం సతీష్ ప్రభాకర్ కాపు కళ్యాణ మండపంలో నిర్వహించిన కార్యక్రమంలో చాందిని శ్రీ ని సత్కరించి జ్ఞాపికను అందజేశారు.ఈ సందర్భంగా కాపు సేవా సంఘం అధ్యక్షుడు ఇక్కుర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ.....విన్నకోట చాందిని శ్రీ రూపొందించిన బే ఆఫ్ బాపట్ల వెబ్‌సైట్ ద్వారా బాపట్ల జిల్లాకు మంచి గుర్తింపు లభించిందన్నారు. నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సమాచార వేదికలను రూపొందించాలని ఆకాంక్షించారు. చాందిని శ్రీ ప్రతిభ, సాంకేతిక పరిజ్ఞానం, సృజనాత్మక ఆలోచనలు యువతకు స్ఫూర్తిగా నిలవాలని ఆయన అన్నారు. భవిష్యత్తులో మరిన్ని వినూత్న ఆలోచనలతో ప్రజలకు ఉపయోగపడే విధంగా వెబ్‌సైట్‌ను మరింత అభివృద్ధి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ కాపు సేవా సంఘం పెద్దలు,కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.



## 11వ వార్డు కౌన్సిలర్ సన్మానించిన మైనారిటీ నాయకులు..

దేవరకద్ర ఆగస్టు 20 ప్రజావి క్షణం

దేవరకద్ర మున్సిపాలిటీ లో 11వ వార్డ్ కౌన్సిలర్ రాధ కొండల్ జన్మదిన సందర్భంగా గురువారం రాత్రి మైనారిటీ నాయకులు సిరాజ్ హసనొద్దీన్ రెహమాన్, జిల్లు అజ్జు, రబ్బానీ, రియాజ్, కేక్ కట్ చేసి శాలువ కప్పి శుభాకాంక్షలు తెలిపారు.





## వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు మానవత్వం:... ఆసుపత్రిలో అస్వస్థతతో ఉన్న మున్సిపల్ సూపర్వైజర్ కట్ట శ్రీనివాసరావును పరామర్శ

అశ్వారావుపేట ఆగష్టు 20(ప్రజా వీక్షణం)

అశ్వరావుపేట మున్సిపాలిటీ పరిధిలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ సూపర్వైజర్‌గా నిరంతరం ప్రజలకు, కార్యాలయ బాధ్యతలకు అంకితభావంతో సేవలందిస్తున్న కట్ట శ్రీనివాసరావు ఈరోజు అకస్మాత్తుగా తీవ్ర నీరసం మరియు అస్వస్థతకు గురయ్యారు. దీంతో అప్రమత్తమైన తోటి సిబ్బంది, కుటుంబ సభ్యులు ఆయనను వెంటనే మెరుగైన వైద్యం కోసం స్థానిక జీవన మల్టీస్పెషాలిటీ హాస్పిటల్‌లో చేర్పించారు. ప్రస్తుతం ఆయన అక్కడ వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నారు.అలాగే కట్ట శ్రీనివాసరావు ఆసుపత్రిలో చేరిన విషయం తెలుసుకున్న అశ్వరావుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే ఆసుపత్రికి బయలుదేరి వెళ్లారు. అక్కడ చికిత్స పొందుతున్న శ్రీనివాసరావును ఆప్యాయంగా పలకరించి, ఆయన ఆరోగ్య పరిస్థితిని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించి, ఎలాంటి ఆందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు. ఆసుపత్రి వైద్యులతో ప్రత్యేకంగా మాట్లాడిన వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు, శ్రీనివాసరావుకు ఎటువంటి లోపం లేకుండా అత్యుత్తమ వైద్యం అందించాలని, ఆయన త్వరగా కోలుకునేలా అన్ని రకాల ప్రత్యేక చికిత్సలు చేయాలని ఆసుపత్రి యాజమాన్యాన్ని కోరారు. కట్ట శ్రీనివాసరావు త్వరలోనే సంపూర్ణ ఆరోగ్యంతో, పూర్వ వైభవంతో తిరిగి కోలుకుని ప్రజలకు సేవలందించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.ఈ పరామర్శ కార్యక్రమంలో కట్ట శ్రీనివాసరావును పరామర్శించిన వారిలో అశ్వరావుపేట మండల యూత్ నాయకులు జూపల్లి ప్రమోద్, అశ్వరావుపేట కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ నండ్రు రమేష్, ప్రముఖ జర్నలిస్ట్ నక్క సత్యనారాయణ (విలేకర్ సత్తన్న), 18వ వార్డు కౌన్సిలర్ తిరుమల శెట్టి వెంకన్న బాబు, మోర్ల వెంకన్న తదితరులు పాల్గొని శ్రీనివాసరావు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.





## వెలగపాడులో జోరుగా కూటమి ప్రభుత్వ ప్రచారం:.....నాయకత్వం వహించిన టిడిపి సీనియర్ నాయకులు శీలం వెంకటేశ్వరరావు

టి.నర్సాపురం మండలం:ఆగష్టు 20(ప్రజా వీక్షణం)

టీడీపీ సీనియర్ నాయకులు శీలం వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు, వెలగపాడు పంచాయతీ వీరభద్రవరం గ్రామంలో కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించేందుకు పార్టీ శ్రేణులు 'ఇంటింటి ప్రచారం' కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించాయి. శీలం వెంకటేశ్వరరావు మార్గదర్శకత్వంలో, గ్రామ కమిటీ ప్రెసిడెంట్ జోనుబోయిన వెంకటేశ్వరరావు (భాషా) ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఫలాలు అందేలా చూడటమే తమ ప్రాధాన్యత అని వారు స్పష్టం చేశారు.అలాగే ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బచ్చు నాగేశ్వరరావు, వీరభద్రవరం సర్పంచ్ నైనారపు జలపాలు, వార్డు మెంబర్ తట్టుకోళ్ళ సుబ్బారావు, నాయకులు నరదల చంద్రరావు, గుర్రుముచ్చు మల్లిబాబు, టీ.నర్సాపురం మండల ఐటీడీపీ జనరల్ సెక్రటరీ శీలం రత్నబాబు, మండలం తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ యర్రగొర్ల సుబ్బారావుతో పాటు పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రజాహిత కార్యక్రమాలపై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.



ప్రజావీక్షణం
దినపత్రిక

# కేశవాపూర్ ను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాం





## సోలార్ మోడల్ విలేజ్‌గా అభివృద్ధి.. ప్రజా సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు

### మంత్రి పొన్నం ప్రభాకర్

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 20 (ప్రజా వీక్షణం న్యూస్)**

కేశవాపూర్‌ను అన్ని రంగా ల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామ ని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఎల్కతుర్తి మండలం కేశవా పూర్‌లో గురువారం నిర్వ హించిన 'పల్లె పల్లెకు పొన్నం అన్న.. పల్లె పల్లెలో ప్రజా పాలన' కార్యక్రమం లో ఆయన పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరిం చారు. గ్రామంలో 506 మందికి పెన్షన్లు, 22 ఇంది రమ్మ ఇళ్లు, 526 కుటుం బాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 630 కుటుంబాలకు గ్యాస్ సబ్సి డీ అందుతున్నట్లు అధికా రులు తెలిపారు. మహిళా సంఘాలకు రూ.49.67 లక్షల వడ్డీలేని రుణాలు, బ్యాంకు లింకేజీ ద్వారా రూ.16.96 కోట్ల రుణాలు అందినట్లు వివరించారు. 5,486 మంది రైతులకు రైతు భరోసా కింద రూ. 5.03 కోట్లు, 447 మందికి రూ.3.91 కోట్ల రుణమాఫీ ప్రయోజనం అందినట్లు తెలిపారు.

**రూ.3.5 కోట్లతో రహదారి పనులు**

గుంటూరు పల్లె నుంచి కేశవాపూర్ వరకు రూ.3.5 కోట్లతో రహదారి పనులు మంజూరయ్యాయని మంత్రి తెలిపారు. కేశవా పూర్--అంబాల, పెంబర్తి రహదారులతో పాటు గ్రామంలో సీసీ రోడ్లు, శివా లయ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని చెప్పారు.

**సోలార్ మోడల్ విలేజ్‌గా అభివృద్ధి**

కేశవాపూర్‌ను సోలార్ మోడల్ విలేజ్‌గా ఎంపిక చేసినట్లు పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రతి ఇంటికీ సోలార్ విద్యుత్, సోలార్ పంపులు ఏర్పాటు చేసి, అదనపు విద్యుత్‌ను విక్ర యించుకునే అవకాశం కల్పిస్తామన్నారు. 300 ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు చేపడితే గ్రామాభి వృద్ధికి రూ.10 లక్షలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో సబ్ మార్కెట్ యార్డు ఏర్పాటు కు చర్యలు తీసుకుంటామ ని తెలిపారు.

**నీటి సంరక్షణకు ప్రాధాన్యం**

'జలసిరి' కార్యక్రమం ద్వారా ఇంకుడు గుంతలు, వాటర్ పిట్లు, బోర్ ఇంజెక్ష న్ పాయింట్లు ఏర్పాటు చేసి నీటిని సంరక్షించాలని మంత్రి సూచించారు. మహిళలకు కుట్టుమిషన్లు, మహిళా సంఘాలకు స్టీల్ బ్యాంకులు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశా లల్లో విద్యార్థుల సంఖ్య పెంచడంతో పాటు గ్రామం లో పారిశు ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారుల ను ఆదేశించారు. అర్హులైన వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, గీత, చేనేత కార్మికులు కొత్త పెన్షన్ల కోసం ఈ నెల 31 లో గా దరఖాస్తు చేసుకోవాల ని మంత్రి సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ మోత్కుపల్లి శ్రీకాంత్‌రెడ్డి, అధికారులు, ప్రజాప్రతిని ధులు, రైతులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులు మొక్కలు నాటి సంరక్షించాలి

## సుజాత విద్యానికేతన్‌లో వన మహోత్సవం సందర్భంగా మొక్కల పంపిణీ





**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 20 (ప్రజా వీక్షణం న్యూస్)**



వన మహోత్సవంలో భాగంగా 66వ డివిజన్ హసన్పర్తి లోని సుజాత విద్యాని కేతన్ ఉన్నత పాఠశాలలో పర్యావరణ మిత్ర యూనిట్ ఆధ్వర్యం లో గురు వారం మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వ హించారు. పాఠశాల ప్రిన్సి పాల్ ఆకుతోట శాంతారా మ్ కర్ణ ఆధ్వర్యంలో జరిగి న కార్యక్రమానికి హార్టికల్చ ర్ అధికారి లక్ష్మారెడ్డి,మాజీ అటవీశాఖ అధి కారి కాజీ పేట పురుషోత్తం, జిల్లా అధ్య క్షుడు, మాజీ కార్పొరే టర్ గురుమూర్తి శివకుమా ర్, వకుళాభరణం శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజ రయ్యారు. ఈ సందర్భంగా హార్టికల్చర్ అధికారి లక్ష్మా రెడ్డి మాట్లాడుతూ విద్యా ర్థులకు చదువుతో పాటు పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పిస్తూ 35 ఏళ్లుగా మొక్కల పంపిణీ చేపట్టడం అభినందనీయ మన్నారు. విద్యార్థులు మొక్కలు నాటడమే కాకుం డా వాటిని సంరక్షించాలని సూచించారు. పాఠశాల విద్యార్థుల కోసం 500 మొక్కలు అందించినట్లు తెలిపారు. మాజీ అటవీ శాఖ అధికారి పురుషోత్తం మాట్లాడుతూ పర్యావర ణాన్ని, అడవులను, వన్య ప్రాణులను పరిరక్షించడం ప్రతి పౌరుడి బాధ్యత అన్నారు. విద్యార్థులు మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తూ పచ్చదనం పెంపొందించేందుకు కృషి చేయాలని సూచించారు.మాజీ కార్పొరేటర్ గురు మూర్తి శివకుమార్ మాట్లా డుతూ పాఠశాల గత 35 ఏళ్లుగా పర్యావ రణహిత కార్యక్రమాలు నిర్వహించ డం అభినందనీయమన్నా రు. ప్రిన్సిపాల్ శాంతారామ్ కర్ణ మాట్లాడుతూ ఇప్పటి వరకు పాఠశాల ఆధ్వర్యం లో సుమారు 40 వేల మొక్కలు నాటి సంరక్షించి నట్లు తెలిపారు. పర్యావర ణ పరిరక్షణకు చేసిన కృషి కి ఆరు సార్లు జాతీయ స్థాయి పర్యావరణ మిత్ర అవార్డులు అందు కున్నట్లు చెప్పారు. భవిష్యత్తులో మట్టి వినాయక విగ్రహాల తయారీ, పేపర్ కైట్స్ డే, కాలుష్య రహిత దీపావళి వంటి కార్యక్రమాలు నిర్వ హిస్తామన్నారు.అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయు లు, తల్లిదండ్రులకు అతి థుల చేతుల మీదుగా మొక్కలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సి పాల్ గూడూరు లక్ష్మీనారా యణతో పాటు ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

# భావితరాలకు అనుభవాల నిధి, మన జీవిత మార్గ నిర్దేశకులు వృద్ధులు

### -నేడు జాతీయ వృద్ధుల దినోత్సవం



## NATIONAL SENIOR CITIZENS DAY

పాశ్చాత్య పోకడలకు అలవాటు పడుతున్న ఈ కాలంలో ప్రతి దానికీ ఒకరోజంటూ నిర్ణయించారు. ఇందులో భాగంగానే ఆగస్టు21వ తేదీని జాతీయ వృద్ధుల దినోత్సవం గా నిర్ణయించారు.వృద్ధులంటే ఒడలిన శరీరం నెలకు ఒకసారి తీసుకునే పింఛనుదారులు కారు భావితరాలకు అనుభవాల నిధి మన జీవిత మార్గ నిర్దేశకులు వారు...వృద్ధుల దినోత్సవం అంటే వృద్ధుల శ్రేయస్సు, వారి సామాజిక భాగస్వామ్యాన్ని గుర్తించడం వారిని అభినందించడం కోసం జరుపుకునే రోజు ఇది..ఈ రోజున వృద్ధుల నుంచి సమాజం నేర్చుకోవాల్సిన అనుభవాల గురించి, వారి సమస్యల పరిష్కారాల గురించి, అలాగే వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించడం గురించి తెలుసుకోవాలి. జాతీయ వృద్ధుల దినోత్సవం (నేషనల్ సీనియర్ సిటిజన్స్ డే) ప్రతి సంవత్సరం ఆగస్టు 21న దేశవ్యాప్తంగా జరుపుకుంటారు. వృద్ధులకు మద్దతునిస్తూ వృద్ధుల శ్రేయస్సు,సమాజంలో వారి భాగస్వామ్యాన్ని గుర్తించి అభినందించడం కోసం ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు 1988, ఆగస్టు 19న అమెరికా అధ్యక్షుడు రోనాల్డ్ రీగన్ ప్రకటనపై సంతకం చేశారు, ఆగస్టు 21ని జాతీయ వృద్ధుల దినోత్సవంగా ప్రకటించాడు. దాని ఆధారంగా, వృద్ధుల పట్ల నిరాదరణ తగ్గించేందుకు, వారి సంరక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం కూడా ఆగస్టు 21ని జాతీయ వృద్ధుల దినోత్సవంగా ప్రకటించింది.భారతదేశంలో ప్రస్తుతం 15 కోట్లమందికి పైగా వృద్ధులున్నారు.భారతదేశంల, అరవై లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న వ్యక్తులను వృద్ధులుగా (సీనియర్ సిటిజన్లు) అని పిలుస్తారు. వీరు దశాబ్దాలుగా జీవిస్తున్న జీవితం నుంచి ఎంతో జ్ఞానాన్ని, అనుభవాలతో సమాజానికి ఎంతో దోహదపడతారని, వస్తున్న యువతరంకు వివేకం, తెలివితేటలతో జీవితాన్ని ఎలా గడపాలో, సమాజాన్ని ఉద్ధరించడానికి, సీనియర్ సిటిజన్లు చేసిన కృషిని గౌరవించడానికి ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు.భారతదేశంలో వృద్ధులకు కలిపిస్తున్న ఆర్థిక ప్రయోజనాలలో పోస్ట్ ఆఫీస్, బ్యాంకులలో వేసే సొమ్ముపై సాధారణ పౌరుల కంటే వీరికి ఫిక్స్డ్ డిపాజిట్లు, రికరింగ్ డిపాజిట్లు, పొదుపు ఖాతాలపై అధిక వడ్డీ రేట్లకు అర్హులు. వీరికి అందిస్తున్న ప్రయోజనాలలో పన్ను మినహాయింపు పరిమితి ఎక్కువగా ఉంటుంది, వారు వైద్య బిల్లులు, ఆరోగ్య భీమా ప్రీమియంలు, కొన్ని పథకాలలో పెట్టుబడి వంటి ఖర్చులకు మినహాయింపులను క్లెయిమ్ చేయవచ్చును. ప్రభుత్వాల నుంచి వచ్చే పెన్షన్ పథకాలైన సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్ (ఎస్సీఎస్ఎస్), నేషనల్ పెన్షన్ సిస్టమ్ (ఎన్పీఎస్), ప్రధాన మంత్రి వయ వందన యోజన (పీఎంవీవీవై) వంటి అనేక పెన్షన్ పథకాలు సీనియర్ సిటిజన్ల కోసం ప్రత్యేకంగా అందుబాటులో ఉన్నాయి. ఇంతేగాక ఆరోగ్య బీమా, రవాణా, భారతదేశం లోని కొన్ని రాష్ట్రాలు సీనియర్ సిటిజన్లకు ఆస్తి పన్ను మినహాయింపులను అందిస్తున్నాయి.వృద్ధుల పట్ల నిరాదరణ తగ్గించేందుకు, ఆదరణ పెంచేందుకు, వారి నుంచి సమాజం నేర్చుకోవాల్సిన అనుభవపాఠాల ఆవశ్యకతపై, వారి సమస్యల పరిష్కారాలపై తీసుకోవాల్సిన పనులపై, కుటుంబ సభ్యుల నుంచి ఎదుర్కొనే వేధింపుల నివారణకు, వారికి ప్రయాణాల్లో రాయితీలపై, ఫించన్లపై, ఉచిత వైద్యంపై ఈ రోజున జరిగే ప్రత్యేక సమావేశాలలో చర్చిస్తారు.వివిధ రంగాలలో ప్రావీణ్యం సంపాదించిన వృద్ధులకు సత్కారాలు, సన్మానాలు చేస్తారు.ఇటీవల తల్లిండ్రులను పెళ్లయ్యాక పిల్లలు సరిగా చూసుకోలేక వృద్ధాశ్రమలలో, రోడ్లపై, అడవులలో వదిలేస్తున్న ఘటనలు దేశవ్యాప్తంగా అనేకం చూస్తూనే ఉన్నాం. ఇలా కాకుండా చిన్నతనంలో వాళ్లు మనపై చూపించిన ప్రేమను గుర్తించుకొని చివరి సమయంలో వారిని జాగ్రత్తగా చూసుకోవలసిన బాధ్యత మనపై ఎంతైనా ఉంది. మనము వృద్ధులైన మన తల్లిదండ్రులపై చూపిస్తున్న ప్రేమలు అభిమానాలను మన పిల్లలు కూడా చూసి పెరుగుతున్నారనే విషయాన్ని మనం గమనించాలి.

Printed & published owned by K.SRAVAN KUMAR. Printed Published RK PRINTING PRESS at 6-1-948 Boyawada Street Nalgonda.Pin : 508001. Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. RNI.NO.APTEL/2009/29433.(CELL ) 9866330400 prajaveekshanam@gmail.com